


# తెలంగాణ కాంగ్రెస్ కమిటీ
# ఎన్నికల ప్రణాళిక – 2014

# తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ

## ఎన్నికల ప్రణాళిక - 2014

ప్రతి చేతికీ శక్తి
ప్రతి చేతికీ ప్రగతి



# విషయ సూచిక


1. పరిచయం
2. తెలంగాణ – ఒక స్వప్నం సాకారమైనది.
3. తెలంగాణా సాకారంలోని కొన్ని కీలక ఘట్టాలు.
4 గత పది సంవత్సరాలలో మా కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో సాధించిన విజయాలు.
5 మీ ఆకాంక్ష – మా ప్రతిజ్ఞ
6 విద్యారంగం
7. ఆరోగ్యం మరియు పౌష్టికాహారం
8. త్రాగునీరు, గృహ మరియు పారిశుద్ధ్యం
9. ఎస్.సి. / ఎస్.టి. / ఒ.బి.సి. / ఇ.బి.సి. / మైనారిటీల అభివృద్ధి
10. ఒ.బి.సి.ల కోసం వివరణాత్మక కార్యాచరణ ప్రణాళిక
11. మైనార్టీ ల కోసం వివరణాత్మక కార్యాచరణ ప్రణాళిక
12. గిరిజనుల కోసం వివరణాత్మక కార్యాచరణ ప్రణాళిక
13. ఇ.బి.సి.ల కోసం వివరణాత్మక కార్యాచరణ ప్రణాళిక
14. మహిళల అభివృద్ధి కోసం
15. యువత సాధికారత
16. ఉపాధి / ఉద్యోగావకాశాలు
17. వ్యవసాయం మరియు పశు సంవర్ధకం
18. భూ సంస్కరణలు
19. నీటి పారుదల అభివృద్ధి
20. మౌలిక వసతులు మరియు పారిశ్రామికాభివృద్ధి
21. చిన్న, మధ్యతరహా మరియు భారీ పరిశ్రమలు – వివరణాత్మక కార్యాచరణ ప్రణాళిక
22. విద్యుత్
23. సింగరేణి పారిశ్రామిక కారిడార్
24. పట్టణాభివృద్ధి – స్మార్ట్ సిటీలు, సేఫ్ సిటీలు మరియు బ్రాండ్ హైదరాబాద్:
25. స్మార్ట్ సిటీస్, సేఫ్ సిటీస్
26. పర్యాటకం, సంస్కృతి మరియు ఆధ్యాత్మికత
27. పాలనా సంస్కరణలు
28. పంచాయత్‌రాజ్ సంస్థల మరియు పట్టణ స్థానిక సంస్థల సాధికారికత
29. ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ
30. ఎన్‌ఆర్‌ఐల సంక్షేమం
31. సినిమా పరిశ్రమ & టీవీ ప్రొడక్షన్
32. పోలీసు పాలనా వ్యవస్థ
33. మా అభ్యర్థన


ప్రతి చేతికీ శక్తి
ప్రతి చేతికీ ప్రగతి

"అభివృద్ధి అంటే ఫ్యాక్టరీలు, డ్యామ్‌లు, రోడ్లు కట్టడం మాత్రమే కాదు. అభివృద్ధి అనేది ప్రజలకోసం. అభివృద్ధి యొక్క లక్ష్యం, ప్రజల భౌతిక, సాంస్కృతిక మరియు మానసిక తృప్తిని ప్రజలకు కలగజేయడం. ఈ విధమైన అభివృద్ధిలో మానవీయ కోణం అన్నది అన్నింటికంటే విలువైనది."

స్వర్గీయ శ్రీ రాజీవ్ గాంధీ
(భారతదేశ మాజీ ప్రధాన మంత్రి)

జరగబోయే సార్వత్రిక ఎన్నికలను పురస్కరించుకొని ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ (ఐఎన్‌సి) మేనిఫెస్టో-2014ని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (టీపీసీసీ) తెలంగాణ ప్రజలకు సమర్పిస్తోంది. తెలంగాణ ప్రజల దీర్ఘకాలిక ఆకాంక్షలను నెరవేర్చేలా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన చారిత్రక సందర్భంలో పార్టీ యొక్క ఈ తొలి మేనిఫెస్టోను మీ ముందుకు తీసుకువస్తున్నందుకు ఎంతో గర్వంగా వుంది. ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న తెలంగాణ ప్రజల ఆశలను, ఆకాంక్షలను ఈ మేనిఫెస్టో ప్రతిబింబిస్తుంది. వీటిని నెరవేర్చడానికి, రేపటి నవతెలంగాణ నిర్మాణం కోసం అహర్నిశలు శ్రమించడానికి తెలంగాణప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నాయకత్వం కంకణం కట్టుకొని ఉందని తెలియజేస్తున్నాము.

## తెలంగాణ - ఒక స్వప్నం సాకారమైనది.

60 సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న ఒక కల గత ఫిబ్రవరి 20వ తేదీన పార్లమెంటు ద్వారా తెలంగాణ రాష్ట్ర రూపంలో సాకారమైనది. దీనికి తెలంగాణ ప్రజలందరూ గర్వపడాలి. నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షలు ఆ రోజున నెరవేరడానికి మన ప్రియతమ సోనియా గాంధీ నేతృత్వంలోని కాంగ్రెస్ పార్టీ మరియు డాక్టర్ మన్మోహన్ సింగ్ సారథ్యం లోని యూ.పి.ఎ. ప్రభుత్వం ఆధ్వర్యంలో మన తెలంగాణ రాష్ట్ర కల సాకారమైనది.

మనందరం కూడా గతంలో జరిగిన సంఘటనలను ఒక్క సారి మననం చేసుకోవాలి. తెలంగాణ అవతరణ కోసం 1999లో అప్పటి కేంద్ర హోం శాఖ మంత్రి అద్వానికి శ్రీమతి సోనియా గాంధీ లేఖ వ్రాయడం జరిగింది. ఆ రోజునే శ్రీమతి సోనియాజీ తెలంగాణ రాష్ట్రానికి అంకురార్పణ చేశారు. అప్పట్లో భారతీయ జనతాపార్టీ సారధ్యంలో ఉన్న ఎన్.డి.ఎ. ప్రభుత్వం తెలుగు దేశం పార్టీ ఒత్తిడులకు తలొగ్గి శ్రీమతి సోనియాజీ విజ్ఞాపనను తిరస్కరించింది. అయినప్పటికీ శ్రీమతి సోనియాజీ తెలంగాణ ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, అరవయ్యేళ్ళుగా అణగారిపోతున్న తెలంగాణ ప్రజల బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించి ఇచ్చిన మాటలకు కట్టుబడి ఎన్నో ఆటుపోట్లను తట్టుకొని తెలంగాణా ప్రజల చిరకాల స్వప్నాన్ని సాకారం చేసినందుకు మనందరం ఆమె మనోధైర్యాన్ని, ఆమె దృఢసంకల్పాన్ని అభినందించాల్సిందే. కృతజ్ఞతలు తెలుపుకోవాల్సిందే.

## తెలంగాణా సాకారంలోని కొన్ని కీలక ఘట్టాలు.

**డిసెంబర్ 9, 1999** : ప్రత్యేక తెలంగాణ కోసం డా|| చిన్నారెడ్డి సారథ్యంలో ముప్పై తొమ్మిది మంది ఎమ్మెల్యేల సంతకాలతో కూడిన విజ్ఞాపన పత్రం అధినేత్రి శ్రీమతి సోనియా గాంధీకి అందజేత. ఈ విషయమై ఆనాడు

# తెలంగాణ ప్రదేశ్

## ఎన్నికల ప్రణా

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీచే మన్మోహన్ సింగ్ ఆధ్వర్యంలో సబ్ కమిటీ ఏర్పాటు. ఈ కమిటీ నివేదిక ఆధారంగా ఆనాటి ఎన్.డి.ఎ. ప్రభుత్వానికి శ్రీమతి సోనియా జీ లేఖ సమర్పణ. అప్పటి హోం శాఖ మంత్రి అద్వానీ ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు తిరస్కరణ.

**డిసెంబర్ 9, 2009** : ప్రత్యేక తెలంగాణ ఏర్పాటుకు కాంగ్రెస్ సారథ్యంలోని యు.పి.ఎ. ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉద్ఘాటన. ప్రక్రియ వేగవంతానికి చర్యలు తీసుకుంటున్నట్లు ప్రకటన.

**డిసెంబర్ 10, 2009** : కాంగ్రెస్ మినహా అన్ని పార్టీలు కూడా 'యు' టర్న్ తీసుకున్నాయి. ప్రక్రియకు వ్యతిరేకమని ప్రకటన.

**ఫిబ్రవరి 3, 2010** : తెలంగాణ ఏర్పాటు కోసం జస్టిస్ శ్రీ

కృష్ణ నేతృత్వంలో అయిదుగురు సభ్యులతో కూడిన కమిటీ ఏర్పాటు.

**డిసెంబర్, 2010 :** ఆరు సూచనలతో కూడిన నివేదికను శ్రీకృష్ణ కమిటీ సమర్పించింది.

**జూలై 30, 2013 :** తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు యు.పి.ఎ. సమన్వయ సంఘం మరియు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ తీర్మానం.

**అక్టోబర్ 3, 2013 :** ఆంధ్రప్రదేశ్ విభజనకు కేంద్ర కేబినేట్ ఆమోదం మరియు మంత్రుల బృందం ఆధ్వర్యంలో రోడ్ మ్యాప్ మరియు చర్చల ప్రక్రియ ప్రారంభం.

**డిసెంబర్ 5, 2013 :** ఆంధ్రప్రదేశ్ పునర్విభజన బిల్లు 2013 కోసం మంత్రుల కమిటీ చేసిన సిఫారసులకు క్యాబినేట్ ఆమోదం మరియు రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీకి

# కాంగ్రెస్ కమిటీ

## ఔక - 2014

సిఫారసు, రాజ్యాంగ నిబంధన ఆర్టికల్ 3 ప్రకారం ఆంధ్రప్రదేశ్ శాసన సభ అభిప్రాయం కోరిన రాష్ట్రపతి.

**ఫిబ్రవరి 13, 2014 :** లోక్ సభలో బిల్లు సమర్పణ.

**ఫిబ్రవరి 20, 2014 :** తెలంగాణ బిల్లుకు ఆమోదం.

### గత పది సంవత్సరాలలో మా కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌లో సాధించిన విజయాలు.

- రైతులకు ఉచిత కరెంటు.
- రైతులకు రూ. 50 వేల ఋణ భారం వరకు చెల్లింపులో వన్‌టైమ్ సెటిల్‌మెంట్ విధానం.
- ఆర్థిక ఇబ్బందులను తట్టుకోలేక చనిపోయిన రైతుల కుటుంబాలకు రూ. లక్ష రూపాయల ఆర్థిక సహాయం.
- బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు 'పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్' పథకం ద్వారా ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యం. ఈ సౌకర్యం వలన 6 లక్షల మంది విద్యార్థులకు వెసులుబాటు. వృత్తి విద్యా కోర్సులైన ఇంజనీరింగ్, మెడికల్, ఎం.బి.ఎ., ఎం.సి.ఎ, బి.ఎడ్ తదితర వృత్తి విద్యా కోర్సులు చదివిన విద్యార్థులకు ప్రయోజనం చేకూరింది. గత 2012 - 13 ఆర్థిక సంవత్సరంలో రూ. 5000 కోట్ల కేటాయించి 6 లక్షలకు పైగా విద్యార్థుల ప్రయోజనాలను కాపాడడం జరిగింది.
- గుడిసెలు లేని రాష్ట్రంగా చేసే లక్ష్యంలో భాగంగా ఇప్పటి వరకూ ఇందిరమ్మ పథకం ద్వారా గ్రామీణ పేదలకు 12.50 లక్షల ఇందిరమ్మ గృహాల నిర్మాణం.
- ప్రపంచ ప్రసిద్ధి పొందిన "అందరికీ ఆరోగ్యం" నినాదం పేరిట పేద ప్రజల కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ ఏర్పాటు. రూ. 2 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం కల్పించి పేద ప్రజల ఆరోగ్యాన్ని కాపాడిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే.

  ఆరోగ్యసంరక్షణ రంగంలో 104 మరియు 108 సేవలు ప్రవేశపెట్టబడినవి.
- 72 లక్షల కుటుంబాలకు గ్యాస్ రాయితీ కల్పించబడింది. రూ. 216కోట్ల సబ్సిడీ వ్యయంతో రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి గ్యాస్ రాయితీ అందించడం జరిగింది.
- మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం చట్టం 2006 నుండి మన రాష్ట్రంలో అమలు చేయబడుతున్నది. దీని ద్వారా ఇప్పటి వరకు 93లక్షల 74వేల 212 కుటుంబాలకు రూ. 20వేల799కోట్లు వేతన రూపంలో చెల్లించబడి నాయి.
- సుమారుగా 70 లక్షల ప్రజలు సామాజిక భద్రత క్రింద ప్రయోజనం పొందుతున్నారు. వయోవృద్ధులు, వితంతువులు మరియు వికలాంగులకు పెన్షన్లు ప్రతి నెల మొదటి తారీఖు నాడే అందజేయ బడుతున్నాయి.

ప్రతి చేతికీ శక్తి
ప్రతి చేతికీ ప్రగతి

- సుమారుగా 50 లక్షల స్వశక్తి మహిళలకు అభయ హస్తం పథకం ద్వారా నెలావారీ పెన్షన్ 60 సం॥రాల వయస్సు దాటిన మహిళలకు అందజేయడం జరుగుతోంది.

- దేశంలో మరెక్కడా లేని విధంగా ఆంధ్రప్రదేశ్‌లో ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి ఒక చట్టం రూపొందించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే. ఆ వర్గాల అభ్యున్నతికి గాను వారికి కేటాయించిన నిధులువారి అభివృద్ధికే ఖర్చు చేయాలి అనే భావనతో షెడ్యూల్డు కులాల మరియు షెడ్యూల్డు తెగల (ప్రణాళిక, కేటాయింపులు మరియు ఆర్థిక వనరుల వినియోగం), 2012 చట్టం రూపొందించడమైనది.

### మీ ఆకాంక్ష – మా ప్రతిజ్ఞ

తెలంగాణ ప్రజల ప్రత్యేక రాష్ట్ర డిమాండ్ రాజకీయ సాధికారత నుండి సాధ్యమయ్యే స్వయం నిర్ణయాధికారం మరియు అభివృద్ధి కొరకు వచ్చిన డిమాండ్. కాంగ్రెస్ పార్టీ ప్రస్తుతం తెలంగాణా ప్రజల ఆకాంక్షలను నెరవేర్చటానికి ఒక అర్థవంతమైన సమయపాలన విధించుకుని పని చేయడానికి మూడంచెల ప్రణాళికను తయారు చేసుకొని మీ ముందుకొచ్చాం.

- అన్ని వర్గాల తెలంగాణా ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని, మరీ ముఖ్యంగా సామాజికంగా మరియు ఆర్థికంగా వెనుకబడిన ఎస్.సి., ఎస్.టి., ఓ.బి.సి, మైనార్టీలు మరియు మహిళలను దృష్టిలో పెట్టుకొని ఒక సున్నితమైన విధానాన్ని తయారు చేయడం.

- ఉద్యోగాలు, జీవనభృతి, సామాజిక న్యాయం, అందరికీ అన్ని రకాల హక్కులు అందుబాటులో ఉండేట్లు చూడటం, అన్ని రకాల సేవలు మరియు హక్కులకు భద్రతనివ్వడం లాంటివి అనేక విధానాలు, కార్యాచరణలు మరియు చట్టాల ద్వారా అందేట్లు చేయడం.

- మానవ వనరుల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, నీటి వనరులు మరియు విద్యుత్ రంగాల అభివృద్ధి కొరకు సరిపడా పెట్టుబడులు లభించేటట్లు చేయడం. దీనిలో యువతకు, వెనుకబడిన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి పెట్టడం.

పైవన్నీ వరిపాలనలో పారదర్శకత మరియు జవాబుదారీతనాన్ని పెంచేట్టుగా పరిపాలనా సంస్కరణలు చేపట్టి అమలు చేసే విధంగా చూడటం. ఇదేగాక ప్రజాస్వామ్య వికేంద్రీకరణ పద్ధతిలో ప్రజలు ప్రభుత్వ నిర్ణయాలు తీసుకోవటంలో పాల్గొనేటట్లు చేసి, ప్రభుత్వ సేవలను ప్రజలకు పంపిణీ చేయటం జరుగుతుంది.

జాతీయ కాంగ్రెస్ పార్టీకి చెందిన తెలంగాణా ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ 2014 సార్వత్రిక ఎన్నికల కొరకు ఆలోచనాయుతమైన, ఆచరణీయమైన మేనిఫెస్టోని మీ ముందు సమర్పిస్తోంది. ఈ మేనిఫెస్టోలో ఈ క్రింది వాగ్దానాలు చేస్తున్నాం.

### IDEA : "Inclusive Development, Focusing on Equity and Accountability"

1. తెలంగాణ ఆశయ సాధనలో అమరులైన వారి కుటుంబాలకు, గత 1969 ఉద్యమంలో మరియు ఇటీవల జరిగిన ఉద్యమాలలో అమర వీరులు జరిపిన త్యాగాలపై వారి కుటుంబాల అభ్యున్నతి కోసం కొన్ని

# తెలంగాణ ప్రదేశ్
## ఎన్నికల ప్రణా

కార్యక్రమాలు చేపట్టదలచాం. ఆ కుటుంబాల్లోని పెద్దలకు పెన్షన్‌లు మంజూరు చేయడం, ఆ కుటుంబంలోని ఒక సభ్యునికి ఉద్యోగం కల్పించడం, ఎక్స్‌గ్రేషియా మంజూరు, ఆ కుటుంబానికి ఒక ఇల్లు మంజూరు చేయడం. ఆ విధంగా అమర వీరుల కుటుంబాలను ఆదుకుంటూ నవ తెలంగాణ నిర్మాణానికి కట్టుబడుతామని తెలియచేస్తున్నాం. అయిదు ఎకరాల స్థలంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన స్థూపాన్ని హైదరాబాద్ నగరంలో నిర్మిస్తాం. రూ. 100 కోట్ల కార్పస్ ఫండ్‌తో దివంగత ప్రొ. జయశంకర్‌ట్రస్టు ఏర్పాటు చేస్తాం.

2. తెలంగాణ ఆశయ సాధనకోసం ఉద్యోగులు చేసిన "సకల జనుల సమ్మె" లో వారు కోల్పోయిన జీతాలను పూర్తిగా చెల్లిస్తూ ఆ సమ్మె కాలాన్ని పని దినాలుగా పరిగణిస్తాం. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు దినం నుంచి

వర్తించే విధంగా ప్రభుత్వ ఉద్యోగులందరికీ ప్రత్యేక తెలంగాణ ఇంక్రిమెంటు. ఆర్టీసీ సిబ్బందికి ఇది వర్తిస్తుంది. ఉద్యోగుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు.

3. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల నిబంధనలకు అనుగుణంగా అంటే 60 ఏళ్ళుగా ఉంటుంది.

4. విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలు తేవడం ద్వారా, మేము రాష్ట్ర విద్యార్థులకు వారి సామాజిక మరియు ఆర్థిక పరిస్థితులతో సంబంధం లేకుండా కేజీ నుండి పిజీ వరకు అత్యుత్తమ ప్రమాణాలతో కూడిన విద్యను అందజేయడానికి నిబద్ధులమై ఉన్నాము. విద్య వాణిజ్యీకరణను నిషేధిస్తాము. ప్రైవేట్ విద్యా సంస్థలలో ఎస్.సి, ఎస్.టి, ఓ.బి.సి, విద్యార్థులకు రిజర్వేషన్‌లు వుండేటట్లు చూస్తాం.

# కాంగ్రెస్ కమిటీ

## ఠిక - 2014

అలానే అన్ని వర్గాల పేద విద్యార్థులు ప్రభుత్వ సంస్థలలో లేదా ఎంపిక చేసిన ప్రైవేట్ సంస్థలలో చదివినా కూడా పూర్తి ట్యూషన్ ఫీజు రీయింబర్స్‌మెంట్ కలుగజేస్తాం.

5. ప్రతి అసెంబ్లీ నియోజక వర్గంలో నవోదయ స్కూల్ పద్ధతిలో స్కూల్‌ని నిర్మిస్తాం.

6. ప్రతి రెవెన్యూ డివిజన్‌లో పాలిటెక్నిక్ లేదా ఐటిఐ నెలకొల్పుతాం.

7. ప్రతి మండలంలో ఎస్.సి, ఎస్.టి, విద్యార్థుల కొరకు రెసిడెన్షియల్ స్కూల్‌ని నెలకొల్పుతాం.

8. విద్యార్థులకు సమతుల్య ఆహారాన్ని అందించడంలో భాగంగా మధ్యాహ్న భోజన పథకానికి అదనంగా ప్రతి దినము ఒక గ్లాసు పాలు మరియు ఒక కోడిగ్రుడ్డు ఇవ్వడానికి నిర్ణయించాం.

9. ప్రభుత్వ పాఠశాలలు మరియు కళాశాలల్లోని అన్ని టీచర్, లెక్చరర్ ఖాళీలను ఒక ఏడాదిలోగా భర్తీ చేస్తాం.

10. "అందరికీ ఆరోగ్యం" నినాదంతో 'సార్వత్రిక ఆరోగ్య సంరక్షణ' పథకం(అందరికీ ఆరోగ్య బీమా అందించడం) విధానం అవలంబించడం ద్వారా అందరికీ ఉత్తమ ఆరోగ్య సేవలు అందుబాటులో వుండేటట్లు చూస్తాం. దీని కొరకై ప్రభుత్వ ఆరోగ్య సంస్థలన్నింటిని మెరుగు పరిచి పబ్లిక్ ప్రైవేట్ భాగస్వామ్యాలను నెలకొల్పుతాం.

11. ప్రతి జిల్లా ఆస్పత్రికి ప్రభుత్వ వైద్య కళాశాలను అనుసంధానపరుస్తాం.

12. గ్రామీణ ప్రాంతాలలో ప్రతి ఇల్లు లేని కుటుంబానికి "రైట్ టు హోమ్‌స్టెడ్" చట్టం ద్వారా 5 సెంట్ల స్థలాన్ని ఇల్లు కట్టుకోవడానికి మరియు అదనపు ఆదాయము పొందేందుకు పెరటి వసతి కల్పించి ఇస్తాం.

13. ఏటా గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలలో బలహీన వర్గాల కోసం ఐదు లక్షల ఇళ్ళను కట్టించి ఇవ్వడం జరుగుతుంది. తాగునీరు మరియు మరుగుదొడ్డి వసతులను అందిస్తాం.

14. ఆదాయం కల్పించే కార్యక్రమాల్లో పెట్టుబడిగా, ప్రతీ స్వశక్తి మహిళా సంఘానికి ఒక లక్ష రూపాయలు అందిస్తాం.

15. వ్యవసాయ, పశుపోషణ, తోటల పెంపకం మరియు మత్స్య రంగాలకు ప్రోత్సహానిస్తాం. ఇందులో పరిశోధన & అభివృద్ధి, మౌలిక వసతులు & మార్కెటింగ్ సేవలు అందజేస్తాం.

16. మోసకారి విత్తన వ్యాపారులు మరియు సంస్థల నుండి రైతులను కాపాడేందుకు రైతు స్నేహపూర్వక ''ఇంటిగ్రేటెడ్ సీడ్ రెగ్యులేషన్ చట్టం'' తీసుకొనివస్తాం.

17. రైతుల ఆర్థిక ప్రయోజనాలను కాపాడటం కోసం వెయ్యి కోట్ల రూపాలతో మార్కెట్ ఇంటర్‌వెన్షన్ ఫండ్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. అన్ని ముఖ్య పంటలపై కనీస మద్దతు ధరను నిర్ణయించడానికి

ప్రతి చేతికీ శక్తి
ప్రతి చేతికీ ప్రగతి

"వ్యవసాయ వ్యయం మరియు ధరల కమీషన్" ను ఏర్పాటు చేస్తాం.

18. వ్యవసాయ కార్యకలాపాలను ప్రోత్సహించేందుకుగాను బ్యాంకు అకౌంట్ కలిగిన ప్రతీ రైతుకు ప్రోత్సాహకంగా రూ. 10,000 అందిస్తాము.

19. ప్రతి వాణిజ్య పంటకు ఒక స్వతంత్ర బోర్డును ఏర్పాటు చేస్తాం. ఇది ఆ పంటకు సంబంధించి సాంకేతిక అభివృద్ధిని, ప్రోసెసింగ్ మరియు వస్తు విలువలను పెంచి మార్కెటింగ్ చేయడం లాంటి విషయాలను చూస్తుంది.

20. గోదావరి నదీజలాలను వినియోగించుకోవడం ద్వారా తెలంగాణ ప్రాంతాన్ని అభివృద్ధి చేసేందుకు 'గోదావరి వ్యాలీ అథారిటీ'ని ఏర్పాటు చేస్తాం. ప్రాణహిత-చేవెళ్ళ ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా చేపట్టి ఐదేళ్ళలో పూర్తి చేస్తాం. గోదావరి నది నీటి వనరులను సాగునీరు మరియు నౌకల ద్వారా సరకు రవాణా కొరకు వాడటం జరుగుతుంది. జలయజ్ఞంలో మొదలు పెట్టిన పనులను నిర్ణీత కాల వ్యవధిలో పూర్తి చేస్తాం. పాలమూరు ఎత్తిపోతల పథకానికి జాతీయ ప్రాజెక్టు హోదా కోసం ప్రయత్నం.

21. ప్రస్తుతం ఉన్న 35,974 చెరువులు, కుంటలకు తొలి ఐదేళ్ళలో మరమ్మత్తులు చేసి పూర్వరూపంలో అందుబాటు లోకి తెస్తాం.

22. అన్ని జిల్లా కేంద్రాలు మరియు పారిశ్రామిక కేంద్రాలు ఆరు లేన్ల అన్ని వాతావరణాలను తట్టుకునే రహదారులతో కలపడం జరుగుతుంది. రాపిడ్ మాస్ ట్రాన్స్‌పోర్ట్‌కు వీలుగా రైల్వే లైన్స్‌తో కలపబడి ఉన్న జిల్లా కేంద్రాలకు ఎమ్.ఎమ్.టి.ఎస్. రైల్వే సర్వీసులు ఏర్పాటు చేయడం జరుగుతుంది. కరీంనగర్ మరియు హైదరాబాద్ మధ్య హై స్పీడ్ రైల్వే లైన్ ప్రవేశపెడుతాం.

23. తెలంగాణను విద్యుత్ మిగులు రాష్ట్రంగా మార్చేలా అందుబాటులో ఉన్న అన్ని వనరులను ఉపయోగించుకుంటూ విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం

24. నిర్దిష్ట రంగ కార్యకలాపాలపై దృష్టి పెడుతూ ప్రత్యేక ఆర్థిక మండళ్ళుగా నూతన పారిశ్రామిక కారిడార్లు. కొత్త పారిశ్రామిక వాడల్ని తయారుచేస్తాం. దీనికోసం ఒక్కొక్క పారిశ్రామిక రంగానికి ఒక స్పెషల్ ఎకనమిక్ జోన్‌ని అభివృద్ధి చేస్తాం. దీంట్లో భాగంగా సింగరేణి కారిడార్‌లో ఫెర్టిలైజర్, థర్మల్ మరియు హైడల్ విద్యుత్ ఉత్పత్తి మొదలైనవి ఆదిలాబాద్, వరంగల్, కరీంనగర్ మరియు ఖమ్మం జిల్లాలలో ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఎగుమతులు మరియు డ్రై పోర్ట్ లను ఖమ్మం, నల్లగొండ జిల్లాలో నెలకొల్పుతాం. ఆదిలాబాద్, మెదక్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్ మరియు నిజామాబాద్ జిల్లాల్లో వ్యవసాయ & హార్టికల్చర్ కారిడార్ ఏర్పరచడం జరుగుతుంది. హైదరాబాద్, రంగారెడ్డి, మెదక్ మరియు మహబూబ్‌నగర్ జిల్లాల్లో ఐటీ, ఫిల్మ్, టీవీ పరిశ్రమ, ఫార్మా పరిశ్రమ కారిడార్ అభివృద్ధి చేస్తాం.

25. కొత్త పారిశ్రామిక వేత్తలకు 10 సంవత్సరాల వరకు ప్రత్యేక టాక్స్ హాలీడే మరియు ఇతర ప్రోత్సాహకాలు

26. రాష్ట్రంలో శరవేగంగా పారిశ్రామికీకరణ చేసేందుకు రాష్ట్ర ఆర్థిక సంస్థను, రాష్ట్ర పరిశ్రమల సదుపాయాల సంస్థను పటిష్టం చేయడం.

# తెలంగాణ ప్రదేశ్

## ఎన్నికల ప్రణా

27. నవ తెలంగాణ నిర్మాణంలో భాగంగా పారిశ్రామిక వర్గాల కోసం, ప్రత్యేక రాయితీలతో కూడిన, సింగిల్ విండో సెల్ ఏర్పాటు చేసి వీలైనంత తక్కువ సమయంలో పారదర్శక రీతిలో అనుమతులను మంజూరు చేయడం.

28. సూక్ష్మ, చిన్న తరహా, మధ్య తరహా పరిశ్రమలకు ప్రోత్సహించడం.

29. మైనారిటీల సబ్-ప్లాన్ ప్రవేశపెట్టబడుతుంది మరియు మైనారిటీల సంక్షేమ విభాగానికి అధికంగా బడ్జెట్ కేటాయింపులు

30. వికలాంగులు, ఒంటరి మహిళలు / వితంతువులను అన్ని ఆర్థిక, సామాజిక అభివృద్ధి పథకాల్లో చేరుస్తాం. వికలాంగుల హక్కులకు రక్షణ.

31. ప్రభుత్వ, సీలింగ్ మిగులు భూములు, భూదానోద్యమ నిరుపయోగ భూములతో సహా అందుబాటులో ఉన్న అన్ని భూములను పేదలకు పంచేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుంటుంది. స్వయం సహాయక బృందాల్లోని అత్యంత నిరుపేద మహిళలకు భూములు కొనేందుకు గాను ఆయా బృందాలకు నిధుల కేటాయింపు.

32. రాష్ట్ర ప్రభుత్వం దిగువ పేర్కొన్న తక్షణ చర్యలను తీసుకుంటుంది.

ఎ) కోనేరు రంగారావు కమిటీ సిఫారసులను ప్రభావపూర్వకంగా అమలు చేయడం

బి) సాదా బినామీల క్రమబద్ధీకరణ మరియు పట్టాల జారీకి దరఖాస్తుల స్వీకరణకు గడువు పొడిగింపు. ప్రభుత్వం కనీసం ఎస్సీ, ఎస్టీలు మరియు మహిళలకు క్రమబద్ధీకరణ రుసుం నుంచి మినహాయింపు ఇవ్వాలి. కటాఫ్ తేదీని 2000 నుంచి 2010కి పొడిగించాలి.

# కాంగ్రెస్ కమిటీ

## 2014

సి) భూమి రికార్డుల్లో పేరు మార్పిడి (మ్యుటేషన్) చేపట్టడం మరియు వారసత్వంగా భూమి పొందిన వారికి పట్టాలు జారీ చేయడం

డి) ఇనాం భూముల పరిష్కారం

ఇ) అటవీ, రెవెన్యూ సరిహద్దు తగాదాలు పరిష్కరించడం మరియు ఆయా భూములను సాగు చేసుకుంటున్న పేదలకు రెవెన్యూ చట్టాల కింద పట్టాలు మంజూరు చేయడం లేదా అటవీ హక్కుల చట్టాల కింద టైటిల్ ఇవ్వడం

ఎఫ్) అటవీ సెటిల్‌మెంట్ ప్రక్రియలను పూర్తి చేయడం

జి) అటవీ హక్కుల చట్టం కింద గిరిజనులకు మరియు సంప్రదాయకంగా అడవుల్లో ఉండే వారికి టైటిల్స్ జారీ చేయడం. టైటిల్స్‌లో తప్పిదాలు / పొరపాట్లు సరిదిద్దడం. కమ్యూనిటీ ఫారెస్ట్ రిసోర్సెస్‌కు టైటిల్స్ జారీ చేయడం

హెచ్) ప్రభుత్వ / ఫరారి పట్టా / ఘాట్ నెంబర్ / బిల్లా నెంబర్ పట్టా భూములను సాగు చేసుకుంటున్న అర్హులైన వారికి పట్టాలు జారీ చేయడం

33. హైదరాబాద్ నగరానికి ఉన్న బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడుతూ దానిని అంతర్జాతీయ నగరంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తాం. ఈ నగరాన్ని అతి కొద్దికాలంలో ఒలంపిక్ గేమ్స్‌కి ఆతిథ్యమిచ్చే నగరంగా తీర్చిదిద్దుతాం. ఇందులో భాగంగా నగర మౌలిక వసతులను మెరుగుపరుస్తాం. రాష్ట్రంలో మిగిలిన నగరాలను కూడా అత్యున్నత సౌకర్యాలను కల్పించే నగరాలుగా తీర్చిదిద్ది ఇక్కడ జీవన విధానాన్ని ఆహ్లాదకరంగా మారుస్తాం.

34. రాబోయే ఏడాది కాలంలో వివిధ విభాగాల్లో ఒక లక్ష మందికి ఉద్యోగాలు. వివిధ విభాగాల్లో ప్రస్తుత బ్యాక్‌లాగ్ ఖాళీలను రెండేళ్ళలోగా భర్తీ చేస్తాం.

35. రానున్న ఐదేళ్ళలో ప్రతి జిల్లాలో ప్రైవేటు మరియు పబ్లిక్ రంగాలలో లేదా స్వయం ఉపాధి ద్వారా ఒక లక్ష మందికి ఉపాధి కల్పించడం లక్ష్యంగా పెట్టుకున్నాం.

36. ప్రతి మండల కేంద్రంలో రాజీవ్‌గాంధీ గ్రామీణ యువ కేంద్రాలను స్థాపించి వీటి ద్వారా లైబ్రరీ, ఇంటర్‌నెట్ సౌకర్యం ఉండే ఐ.టి. సెంటర్, ప్రింటర్స్ మరియు స్కానర్స్ పెట్టి యువకులను పోటీ పరీక్షలకు సన్నద్ధులయ్యేట్టు తీర్చిదిద్దుతాం. ఈ కేంద్రాలు ప్రభుత్వం యొక్క సేవలు మరియు పథకాలు ప్రజలకు సమాచారం తెలిపే కేంద్రాలుగా తయారుచేస్తాం.

37. యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ తరహాలో తెలంగాణా పబ్లిక్ సర్వీసు కమీషన్ ద్వారా ప్రతి సంవత్సరం నిర్ణయించబడిన షెడ్యూలు ప్రకారం ప్రభుత్వ ఉద్యోగాల నియామకం జరిపేట్లు చూస్తాం.

ప్రతి చేతికీ శక్తి
ప్రతి చేతికీ ప్రగతి

తెలంగాణ ఉద్యమంలో చురుకైన పాత్ర వహించిన యువత కోసం జనరల్ కేటగిరి అభ్యర్థులకు రిక్రూట్‌మెంట్ అర్హత గరిష్ఠ వయస్సు పరిమితిని 40 ఏళ్ళకు పెంచుతాం.

38. కాంట్రాక్టు ఉద్యోగ నియామక విధానానికి బదులుగా మంజూరైన ఉద్యోగాల్లో రెగ్యులర్ ఉద్యోగుల నియామకం. కాంట్రాక్టు విధానంలో నియామకాలపై ఇకపై నిషేధం. ఇప్పటికే కాంట్రాక్టు ఉద్యోగులుగా ఉన్న వారికి వరుసగా మూడేళ్ళ పాటు, టీపీఎస్సీ పరీక్షలకు హాజరయ్యేందుకు ఐదేళ్ళ వయోపరిమితి సడలింపు కాంట్రాక్టు ఉద్యోగులుగా 8 ఏళ్ళకు మించి సంతృప్తికరంగా పని చేసి, విధుల్లో కొనసాగుతూ, నిబంధనలకు అనుగుణంగా నియమించబడిన వారిని, సంబంధిత విభాగాల్లో వారి అవసరం గనుక ఉంటే, రిజర్వేషన్లు పాటిస్తూ, సీనియారిటీ, రోస్టర్‌లకు అనుగుణంగా క్రమబద్ధీకరించడం జరుగుతుంది. ఐకేపీ / డీఆర్‌డీఏ విభాగాల్లోని వారికి కూడా ఇది వర్తిస్తుంది.

39. ప్రభుత్వ ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజ్‌లు కంప్యూటరీ కరించబడి ప్రభుత్వ మరియు ప్రైవేటు ఉద్యోగావకాశ సమాచార మిచ్చేట్టు తీర్చిదిద్దుతాం. ఈ ఎక్స్ఛేంజ్‌లు స్కిల్డ్ మరియు అన్‌స్కిల్డ్ కార్మికులకు ఇతర దేశాలలో ఉన్న ఉపాధి అవకాశాలలో నియమింప బడేందుకు సహకారమందించే విధంగా చేస్తాం.

40. స్వర్గీయ రాజీవ్‌గాంధీ కలలు కన్నట్టుగా ప్రజాస్వామ్య పద్ధతిని వికేంద్రీకరించి మనసా వాచ 73 మరియు 74 రాజ్యాంగ సవరణలలో ప్రతిపాదించినట్లు స్థానిక సంస్థలకు నిధులు మరియు విధులు సమకూరేటట్లు చేస్తాం.

41. ఎస్.సి., ఎస్.టి. లకు రాష్ట్రంలో వారి జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కల్పిస్తాం.

42. ఎస్.సి., ఎస్.టి. సబ్‌ప్లాన్‌లను పటిష్టంగా అమలు చేస్తాం.

43. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో ఎస్.సి., ఎస్.టి. బాలబాలికల కొరకు కనీసం ఒక సాంఘీక సంక్షేమ రెసిడెన్షియల్ స్కూల్ / గురుకుల పాఠశాల పెడుతాం. ఎస్సీ, ఎస్టీ హాస్టళ్ళలో మౌలిక వసతులను వచ్చే రెండేళ్ళలో మెరుగుపరుస్తాం.

44. సివిల్ కాంట్రాక్టులతో సహా ప్రభుత్వం సేకరించే వస్తువులు మరియు సేవలలో కొంత శాతాన్ని ఔత్సాహిక ఎస్.సి., ఎస్.టి. పెట్టుబడుదారులకు కేటాయించడం జరుగుతుంది.

45. అన్ని ఎస్.టి. తండాలకు గ్రామ పంచాయితీ హోదా.

46. ఔత్సాహిక ఎస్.సి., ఎస్.టి. పెట్టుబడుదారులకు కోటి రూపాయలు వరకు హామీ లేకుండా రుణాలు ఇప్పించడానికి కృషి చేస్తాం.

47. బి.సి.లకు చేయూతనిచ్చేందుకు "బి.సి. యాక్షన్ ప్లాన్" తయారుచేసి ప్రణాళిక బడ్జెట్లో కొంత భాగాన్ని ప్రతీయేడాది కేటాయిస్తాం. బి.సి. విద్యార్థుల కోసం రెసిడెన్షియల్ స్కూల్స్‌ని పెంచుతాం. బి.సి. హాస్టళ్ళలో సదుపాయాలు మెరుగుపరుస్తాం. బి.సి. ఫైనాన్స్ కార్పోరేషన్‌ను బలోపేతం చేసి బి.సి. వృత్తిపని వారికి

## తెలంగాణ ప్రదేశ్

## ఎన్నికల ప్రణా

ఆదాయాన్ని సమకూర్చేటట్టు చేస్తాం.

48. వృత్తినైపుణ్యాలు గల సిబ్బందితో ఎస్.సి., ఎస్.టి., బి.సి. కమీషన్లను బలపరుస్తాం. సాధారణ ప్రజలకు మరియు ఎస్.సి., ఎస్.టి., ఒ.బి.సి.లకు మధ్య సామాజిక, ఆర్థిక మరియు ఇతర అంతరాలను గుర్తించడానికి అధ్యయనం చేయడానికి కమీషన్లను ఏర్పరచి వాటికి ఎస్.సి., ఎస్.టి. సబ్‌ప్లాన్ల అమలును పర్యవేక్షించే అధికారాలు ఇస్తాం.

49. ప్రతి పేద ఎస్.సి. / ఎస్.టి. / ఒ.బి.సి. / మైనారిటీ పట్టభద్రులకు ఏకకాల భృతి క్రింద పదివేల రూపాయల ఓచర్‌ని ఇవ్వడం జరుగుతుంది. దీనిని వృత్తి నైపుణ్యతను పెంపొందించుకొని ఉద్యోగం వచ్చేంత వరకు సాయపడే విధంగా ఉండేట్టు చూస్తాం.

50. దారిద్ర్య నిర్మూలన కార్యక్రమాలలో 50 శాతం ఎస్.సి. / ఎస్.టి. వర్గాలకు చెందిన వారిని లబ్ధిదారులుగా ఉండేటట్లు చూస్తాం.

51. ఎస్.సి. / ఎస్.టి. విద్యార్థుల తల్లితండ్రులు ఇన్‌కమ్‌టాక్స్ కట్టలేని వర్గం వారైతే ఆదాయంతో నిమిత్తం లేకుండా స్కాలర్‌షిప్స్ ఇస్తాం.

52. ఇంటికి దూరంగా ఉండి చదువుకునే ఎస్.సి. / ఎస్.టి. / ఒ.బి.సి. / మైనారిటీ విద్యార్థుల కొరకు కళాశాల హాస్టళ్ళను ఏర్పాటు చేయడం జరుగుతుంది. వెయ్యి మంది ఎస్.సి. / ఎస్.టి. / ఒ.బి.సి. / మైనారిటీ విద్యార్థులు ఉపయోగించుకునేట్టు "సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్" హైదరాబాద్ నగరంలో ఏర్పాటు చేయడం జరుగుతుంది.

# కాంగ్రెస్ కమిటీ

## ఇక - 2014

53. బెల్ట్ షాపులను పూర్తిగా నిషేదిస్తాం.

54. తెలంగాణ రాష్ట్రంలో ఈ క్రింది రంగాల్లో విధాన మరియు అమలు పత్రాలను నాలుగు నెలలలోపు తయారు చేస్తాం.

    1. విద్యా రంగం
    2. అందరికీ ఆరోగ్యం
    3. భూ సంస్కరణలు
    4. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి
    5. యువత కొరకు ఉపాధి కల్పన
    6. స్వశక్తి సంఘాల ద్వారా మహిళా సాధికారత
    7. అసంఘటిత కార్మికుల సామాజిక భద్రత

55. నవ తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ అడ్వైజరీ కౌన్సిల్ తరహాలో స్టేట్ అడ్వైజరీ కౌన్సిల్‌ని ఏర్పాటు చేసి, మేధావులు మరియు నిపుణుల ద్వారా సలహాలు స్వీకరించి చట్టాలు, విధానాలు మరియు కార్యక్రమాలు చేపట్టే విధంగా పాలన చేస్తాం.

56. 8 నుండి 10 కొత్త జిల్లాలను పరిపాలన సౌలభ్యం నిమిత్తం ఏర్పాటు చేస్తాం.

57. ప్రజా సేవలను అత్యుత్తమ రీతిలో అందించడానికి "రైట్ టు పబ్లిక్ సర్వీసెస్ & గ్రీవెన్స్ రెడ్రెసెల్" చట్టంని తీసుకునివస్తాం.

58. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అవినీతిరహిత, స్వచ్ఛమైన పరిపాలన అందించడానికి కట్టుబడి ఉన్నది. దీనికోసం లోకాయుక్తను మరింత బలోపేతం చేస్తూ చట్టం తీసుకురానున్నాము.

59. రైతులకు పగటి పూట నిరంతరాయ నాణ్యమైన ఉచిత విద్యుత్

60. ప్రైవేటు పాఠశాలలకు సంబంధించి, ఒక ప్రైవేటు ఎడ్యుకేషనల్ సొసైటీ ఒక పాఠశాలను మాత్రమే నిర్వహించుకోవచ్చు. గొలుసుకట్టు పాఠశాలలు ఏర్పాటు చేసేందుకు వీలుండదు. ఇంజినీరింగ్ కాలేజీల తరహాలో వాటిని ఎ,బి,సి,డి లుగా వర్గీకరించడం జరుగుతుంది.

61. ప్రభుత్వ పాఠశాలల సిబ్బందికి అందుబాటు రేట్లతో వసతి

62. ప్రతిభావంతులైన విద్యార్థులు ప్రముఖ జాతీయ, అంతర్జాతీయ విద్యాసంస్థల్లో చదువు కొనసాగించేటట్ల యితే, కొల్లేటరల్ సెక్యూరిటీకి పట్టుబట్టకుండా విద్యార్థి పూచీకత్తుపైనే వడ్డీ లేకుండా లేదా నామమాత్రపు వడ్డీకి విద్యారుణాలు

63. సాంకేతిక యూనివర్సిటీల్లో నానో టెక్నాలజీ, రోబోట్ టెక్నాలజీ, బయో-మెడికల్ ఇంజినీరింగ్, ఫార్మసీ, ఏరోస్పేస్ టెక్నాలజీ లాంటి అగ్రశ్రేణి రీసెర్చ్ సైంటిఫిక్ రంగాలకు అధిక ప్రాధాన్యం మరియు ప్రత్యేక పరిశోధన కేంద్రాల ఏర్పాటు.

64. చిన్న, మధ్యతరహా సంస్థలు మూతపడితే, వాటి

ప్రతి చేతికీ శక్తి
ప్రతి చేతికీ ప్రగతి

పునరుద్ధరణకు అవసరమైన సహాయం, మార్గదర్శకత్వం

65. ఇళ్ళు లేని జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు మరియు హౌజింగ్ సదుపాయాలు.

66. వృద్ధులు, వితంతువులు మరియు వికలాంగులకు పెన్షన్ రూ. 1000కి పెంపు

ఈ కీలక వాగ్దానాలను నెరవేర్చేందుకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ దిగువ పేర్కొన్న విధంగా వివరణాత్మక కార్యాచరణ ప్రణాళికను కలిగి ఉంది.

## విద్యారంగం

మానవుని అభివృద్ధికి విద్య వెన్నుముకలాంటిది. ఇది గుర్తించిన ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ విద్యారంగాన్ని ప్రోత్సహిస్తూ నాణ్యతగల విద్యను అందించేందుకు కృషి చేస్తుంది. విద్య అనేది సమానతను తీసుకు వచ్చే అస్త్రంగా భావిస్తున్న కాంగ్రెస్ సమాన అవకాశాలు గల సమాజంకోసం విద్యా వ్యవస్థను అందరికి చేరే విధంగా రూపొందిస్తుంది. అంతేకాదు ప్రతి విద్యార్థికి విద్యా దిశను నిర్ణయం చేసే అవకాశాన్ని కల్పించడం అవసరం. జాతీయ కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలకు నాణ్యమైన విద్యను అందజేయడం తన బాధ్యతగా స్వీకరిస్తుంది.

వివరణాత్మక కార్యాచరణ ప్రణాళిక

1. తెలంగాణాలోని అన్ని ప్రభుత్వ విద్యా సంస్థల్లో అత్యుత్తమ శిక్షణ పొందిన బోధన సిబ్బందిని నియమించి మౌళిక వసతులను పెంపొందించే చర్యలు తీసుకుంటాం.

2. విద్యార్థులు ఆంగ్ల భాషను అనర్గళంగా మాట్లాడేందుకు శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ ఇప్పిస్తాం. ప్రభుత్వ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమ విద్యా విధానాన్ని ప్రవేశ పెడతాం.

3. మిగతా ప్రపంచంతో తెలంగాణ విద్యార్థులు పోటీ పడే రీతిలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్యను పొందేందుకు అన్ని ఉన్నత పాఠశాలల్లో ఇ-ఎడ్యుకేషనల్ ప్లాట్‌ఫామ్. అమెరికా, మలేసియా, సింగపూర్‌ల తరువాత, మొదటిసారిగా వరంగల్ జిల్లా జనగావ్‌లో 4 ఉన్నత పాఠశాలల్లో ఈ విధానం ఇప్పటికే ప్రవేశపెట్టబడింది.

4. అన్ని మౌళిక సదుపాయాలతో 2,500 మంది విద్యార్థులు 1వ తరగతి నుండి 12వ తరగతి వరకు చదువుకునే విధంగా ప్రతీ జిల్లాలో 20 పాఠశాలలను నెలకొల్పుతాం.

5. ప్రతి జిల్లాకు రెండు రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలు, ఒక పాలిటెక్నిక్ కాలేజ్, ఒక ఐ.టి.ఐ. ఒక పారామెడికల్ ఇనిస్టిట్యూట్, మహిళలకు ఒక రెసిడెన్షియల్ కాలేజ్ నెలకొల్పుతాం.

6. మధ్యాహ్న భోజన పథకంతో పాటు ప్రతి విద్యార్థికి ప్రతిరోజు ఒక గ్లాసు పాలు, ఒక గ్రుడ్డు అందజేస్తారు. ఒక జత షూ కూడా అందించడం జరుగుతుంది.

7. ప్రభుత్వ కళాశాలల్లో ఖాళీగా ఉన్న లెక్చరర్ పోస్టులను వచ్చే రెండేళ్ళలో భర్తీ చేస్తాం.

# తెలంగాణ ప్రదేశ్

## ఎన్నికల ప్రణా

8. అగ్రికల్చర్, హార్టికల్చర్ మరియు వెటర్నరీ విభాగాల్లో మరో రెండు యునివర్సిటీలను నెలకొల్పుతాం.

9. ప్రైవేటు విద్యాసంస్థలతో సహా అన్ని పాఠశాలల్లో అడ్మిషన్ల సమయంలో రిజర్వేషన్లు అమలు అయ్యేలా చూస్తూ పేద ఎస్.సి. / ఎస్.టి. / ఒ.బి.సి. విద్యార్థులకు ఉపకార వేతనాలు అందేలా చూస్తాం.

## ఆరోగ్యం మరియు పౌష్టికాహారం

ప్రతి పౌరునికి నాణ్యమైన ఆరోగ్య సౌకర్యాలను కల్పించడమే భారత జాతీయ కాంగ్రెస్ లక్ష్యం. ఇందుకోసం తెలంగాణ రాష్ట్రంలో కూడా అందరికి ఆరోగ్య సేవలు అందించేందుకు అనేక పథకాలు చేపట్టనున్నాం. ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించడమే కాకుండా ఆసుపత్రుల మౌళిక సదుపాయాలు మెరుగుపరుస్తాం.

గర్భవతులు మరియు బాలింతలకు మెరుగైన ఆరోగ్య సేవలందిస్తాం.

1. ప్రతి కుటుంబానికి ఉచిత ఆరోగ్య సేవలు అందించేందుకు "యూనివర్సల్ హెల్త్‌కేర్" ను అమలుపరుస్తాం.

2. జిల్లా కేంద్రంలోని ఆసుపత్రిని మెడికల్ కాలేజ్ మరియు సూపర్ స్పెషాలిటి హాస్పటల్‌గా అభివృద్ధి పరుస్తాం. ప్రతి జిల్లాలో మరోకొత్త సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నెలకొల్పుతాం.

3. అంగన్‌వాడీల్లో పిల్లలకు వేడివేడి పౌష్టికాహారాన్ని అందిస్తాం.

4. పేద గర్భిణులకు ప్రతిరోజు పౌష్టికారాన్ని అందించడమే కాకుండా బాలింత సమయంలో కూడా దాన్ని కొనసాగిస్తాం.

# కాంగ్రెస్ కమిటీ

## ఓక - 2014

5. ప్రైవేట్ ఆసుపత్రిల్లో రోగులకు అందుబాటు ధరలో వైద్యం ఉండేలా చర్యలు తీసుకుంటాం.

6. తెలంగాణ ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించడం అనేది నిరంతరం కొనసాగే ప్రక్రియ కాబట్టి గ్రామీణ స్థాయిలో ప్రాథమిక ఆరోగ్యం, తాలుకా / జిల్లా స్థాయిలో సెకండరీ హెల్త్ కేర్, టెరిటరీ స్థాయిలో స్పెషాలిటీ కేర్ అందించడం నిరంతరం కొనసాగుతుంది. సమగ్ర ఆరోగ్య రక్షణ అందించేందుకు ఇంటిగ్రేటెడ్ వ్యవస్థ రూపొందించడం జరుగుతుంది. నూతన వ్యవస్థీకృత నిర్మాణం ఏర్పరచడం ద్వారా నిరంతరాయ ఆర్యోగ సంరక్షణను అందించేందుకు రిఫరల్ ఆసుపత్రి సేవలను ప్రధాన స్రవంతి చికిత్స యంత్రాంగంతో సమ్మిళితం చేయడం జరుగుతుంది.

7. ప్రతీ ఇంటికి మరుగుదొడ్డి ఉండేలా చూస్తాం.

### త్రాగునీరు, గృహ మరియు పారిశుద్ధ్యం

అన్ని వర్గాల ప్రజలకు నాణ్యమైన గృహ అవసరాలను కల్పించడం భారత జాతీయ కాంగ్రెస్ ప్రాధాన్యతాంశాలలో ఒకటి. అంతేకాకుండా అందరికీ శుద్ధమైన నీరు అందించడం మా విధి.

1. గ్రామీణ పట్టణ ప్రాంతాల అన్నింటికీ పైపులైన్ల ద్వారా త్రాగునీరు అందించడం వచ్చే పదేళ్ళలో ఫ్లోరైడ్ బాధిత ప్రాంతాలకు కూడా స్వచ్ఛమైన నీరు అందిస్తాం.

2. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లోని ఇల్లు లేనివారికి ఇల్లు కట్టిస్తాం.

3. గ్రామీణ ప్రాంతాల్లో ఇల్లు లేని ప్రతి కుటుంబానికి 10 సెంట్ల భూమిని కేటాయిస్తాం. వారి ఆదాయాన్ని బట్టి ఇల్లు కట్టుకునేందుకు సహాయం అందిస్తాం.

4. పట్టణ ప్రాంతాల్లో మురికివాడల్లో నివసించే ఇల్లు లేని కుటుంబాలకు వచ్చే ఐదేళ్ళలో ఇల్లు కట్టిస్తాం.

### ఎస్.సి. / ఎస్.టి. / ఒ.బి.సి. / ఇ.బి.సి. / మైనారిటీల అభివృద్ధి

సమానత అనేది భారత జాతీయ కాంగ్రెస్ లక్ష్యం. ఎస్.సి., ఎస్.టి. మరియు వెనుకబడిన తెగల అభివృద్ధితోనే సామాజిక ఆర్థిక సమానత సాధ్యమౌతుంది. అదే కాంగ్రెస్ ధ్యేయం.

బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనేక చట్టాలు కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది. రిహబిలేషన్ యాక్ట్ 2013 చట్టం ఇందులో భాగమే. 2012లో 117వ రాజ్యాంగ సవరణ చేసి ఎస్.సి., ఎస్.టి. లకు ఉద్యోగాల్లో పదోన్నతుల కోసం రాజ్యసభలో బిల్లు పాస్ చేయించింది.

ఎస్సీ, ఎస్టీలముస్లిమ్‌ల సామాజిక ఆర్థిక మరియు విద్యా స్థితి గతులపై సమగ్ర నివేదిక ఇవ్వాల్సిందిగా యు.పి.ఎ. ప్రభుత్వం సంచార్ కమిటీ పేరిట 2005లో ఒక కమిటీ వేసింది. 2006లో ముస్లిమ్ మైనార్టీల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ఒక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసింది.

ప్రతి చేతికీ శక్తి
ప్రతి చేతికీ ప్రగతి

ప్రధానమంత్రి 15 సూత్రాల కార్యక్రమంలో ముస్లిమ్ మైనార్టీల సంక్షేమ శాఖ సూచన ప్రకారం 15 శాతం అభివృద్ధి పనులు అదనంగా కేటాయించారు. 20 శాతం పైగా ముస్లిమ్‌లు ఉన్న జిల్లాల్లో వారి అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు రూపొందించారు. విద్య ద్వారా మైనార్టీల సంక్షేమం సాధ్యమని మా పార్టీ నమ్ముతుంది.

కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో ఎస్.సి. / ఎస్.టి. / ఒ.బి.సి. / ఇ.బి.సి. / మైనార్టీల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రె కోసం వివరణాత్మక కార్యాచరణ ప్రణాళిక

1. ఎస్.సి., ఎస్.టి.ల సంక్షేమం కోసం చేయబడిన చట్టాలను తెలంగాణ రాష్ట్రంలో పటిష్టంగా అమలు పరుస్తాం. జనాభా ప్రాతిపదికన కేటాయించిన రిజర్వేషన్లను కొనసాగిస్తాం.

2. ప్రతీ అసెంబ్లీ నియోజకవర్గంలో ఎస్సీ / ఎస్టీ బాలబాలికల కోసం కనీసం ఒక రెసిడెన్షియల్ స్కూల్ ఉండేలా సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్ / గురుకుల సంస్థల విస్తరణ. హాస్టల్స్‌లో సదుపాయాల మెరుగుదల.

3. ఎస్.సి. / ఎస్.టి. / ఒ.బి.సి. / మైనార్టీ పట్టభద్రులకు వృత్తి నైపుణ్యత పెంపొందించేందుకు 10,000 రూపాయల విలువ గల ఓచర్ని ఏక కాల భృతి క్రింద అందచేస్తాం. ఇది ప్రభుత్వ లేదా ప్రైవేటు రంగంలో ఆ వట్టభద్రుండు ఉద్యోగం పొందే వరకు ఉపయోగించుకోవచ్చును.

4. ఎస్.సి. / ఎస్.టి. / బి.సి. కమీషన్లను పటిష్టపరచి, నైపుణ్యత గల సిబ్బంధితో ఆయా వర్గాల మధ్య ఉన్న అంతరాలను పూడ్చేందుకు కృషి చేస్తాం. ఎస్.సి., ఎస్.టి. సబ్‌ప్లాన్‌లను పటిష్టంగా అమలుపరిచేందుకు ఆయా కమీషన్లకు చేయూతనిస్తాం.

5. సివిల్ కాంట్రాక్టులతో సహా వస్తు మరియు సేవల విభాగాల్లో ఎస్.సి. / ఎస్.టి. పెట్టుబడిదార్లకు ప్రోత్సాహకాలు అందిస్తూ వారి రిజర్వేషన్లు కొనసాగిస్తాం.

6. ఎస్.సి. / ఎస్.టి. ఉద్యోగుల పదోన్నతుల్లో రిజర్వేషన్లను కొనసాగించేందుకు గైడ్‌లైన్స్‌ని రూపొందిస్తాం.

7. దారిద్ర్య నిర్మూలనకు సంబంధించిన అన్ని పథకాల్లో కూడా 50 % మంది లబ్ధిదారులు ఎస్సీ/ ఎస్టీలు ఉండేలా చూస్తాం.

8. తల్లిదండ్రులు ఆదాయపన్ను అసెసీలు కానట్లయితే, ఏ విధమైన ఆదాయ పరిమితి లేకుండా ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఉపకార వేతనాలు.

9. ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన అసైన్డ్ భూములు వారికే దక్కేలా చూడడం

## ఒ.బి.సి.ల కోసం వివరణాత్మక కార్యాచరణ ప్రణాళిక

1. బి.సి. లు అన్ని రంగాల్లో ఎదిగేందుకు బి.సి. యాక్షన్ ప్లాన్‌ను విస్తరింపచేస్తాం. బడ్జెట్‌లో అందుకోసం ప్రత్యేక ఏర్పాటు చేస్తాం.

2. బి.సి. ఫైనాన్స్ కార్పొరేషన్, కుల సమాఖ్యలను మరింత బలోపేతం చేస్తూ వాటికి ఆర్థిక సహాయం అందజేస్తాం.



3. 1000 మంది విద్యార్థులకు సరిపడా వసతి మరియు లైబ్రరీ, ఇతర మౌలిక సదుపాయాలతో కూడిన జ్యోతిబాపులే నాలెడ్జ్ సెంటర్‌ను హైదరాబాద్‌లో ఏర్పాటుచేస్తాం.

4. కల్లు గీతపనివారలకు సంబంధించి, జి.ఒ.ఎం. ఎస్.నెం. 767ను సమీక్షిస్తాం.

5. పవర్‌లూమ్, హ్యాండ్‌లూమ్ పరిశ్రమలను ప్రోత్సహించేందుకు యూపీఏ ప్రభుత్వం మంజూరు చేసిన మెగా టెక్స్‌టైల్ పార్క్‌ను పూర్తి చేస్తాం.

6. నూతన సాంకేతికతలతో, అంతర్జాతీయ మార్కెట్లతో వృత్తివనివారల ఉత్పాదక సామర్థ్యాలను మేళవించేందుకు తగు చర్యలు. హస్తకళల పార్కులను ఏర్పాటు చేయడం ద్వారా వృత్తివనివారల కుటుంబాలు పని చేసుకునేందుకు మరియు

ఉత్పాదనలను మార్కెట్ చేసుకునేందుకు వసతి. సహకార సంస్కృతిని పునరుద్ధరిస్తాం.

7. ఓబీసీ వర్గాలకు చెందిన మహిళలకు సాధికారికత కల్పించేందుకు గాను, యార్న్ డయింగ్, స్పిన్నింగ్ మిల్లుల నిర్వహణ, టెక్స్‌టైల్ డిజైనింగ్, తయారీ, అపెరల్ డిజైనింగ్ & తయారీలలో శిక్షణ ఇచ్చేందుకు సిరిసిల్ల, పోచంపల్లిలలో ప్రత్యేక మహిళా ఐటీఐలు.

8. కల్లుగీత కార్మికులు కల్లుగీసే సమయంలో ప్రమాదవశాత్తు మరణిస్తే రూ. 5 లక్షల పరిహారం చెల్లింపు

9. తాటిచెట్ల సంరక్షణ మరియు తాటివనాలకు స్థలం కేటాయింపు.

మైనార్టీ ల కోసం వివరణాత్మక కార్యాచరణ ప్రణాళిక

# కాంగ్రెస్ కమిటీ

## ళిక - 2014

1. జనాభా ప్రకారం కేబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసి మైనార్టీ సబ్‌ప్లాన్‌ను రూపొందిస్తాం.

2. మైనార్టీ సంక్షేమ శాఖకు సరైన ఆర్థిక తోడ్పాటును అందిస్తూ, సక్రమంగా నడిచేలా చేస్తాం.

3. మైనార్టీ యువతకు ఆర్థిక సహాయాన్ని అందిస్తూ, ఉపాధి కల్పన దిశగా అన్ని జిల్లాల్లో కార్యక్రమాలు చేపడతాం.

4. తెలంగాణ రాష్ట్రంలో మైనార్టీలకు రెసిడెన్షియల్ స్కూళ్ళు మరియు జూనియర్ కాలేజీల సంఖ్యను పెంచుతాం.

5. భూమిలేని పేద మైనార్టీలకు వ్యవసాయ భూమి పంపిణీ చేసే విధంగా కార్యక్రమం చేపడతాం.

6. జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన హాస్టళ్ళను నిర్మించి పోటీ పరీక్షలకు ప్రిపేరయ్యే బాలబాలికలకు కోచింగ్ ఇనిస్టిట్యూట్‌లను హైదరాబాద్‌లో నిర్మిస్తాం.

7. ఇల్లులేని మైనారిటీలకు హౌసింగ్ కాలనీ మరియు ఇంళ్ళు నిర్మిస్తాం.

8. మైనార్టీలకోసం ప్రత్యేకంగా హౌసింగ్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌ను నెలకొల్పుతాం.

9. సామాజికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన ముస్లిమ్‌లకు విద్యా సంస్థల్లో మరియు ఉద్యోగాల్లో 4 % రిజర్వేషన్లు కల్పిస్తాం.

10. సామాజికంగా ఆర్థికంగా మరియు విద్యాపరంగా వెనుకబడిన ముస్లిమ్‌లను బి.సి.–ఇ కేటగిరీలో చేర్చుతాం.

11. ఆదాయం లేని మౌజావ్స్ మరియు మజీద్ఇమామ్‌లకు వక్ఫ్ ద్వారా గౌరవ వేతనం ఇస్తాం.

12. సెంట్రల్ వక్ఫ్ యాక్ట్ 2013 ద్వారా వక్ఫ్ బోర్డ్ ఆస్తులను సంరక్షిస్తాం.

13. రాజేంద్ర సచార్ కమిటీ సిఫార్సులను అమలు చేసేందుకు కృషి చేస్తాం.

14. ఉర్దూ మాట్లాడేవారి దామాషా ప్రకారం సరిపడ స్కూళ్ళను మరియు టీచర్లను సమకూరుస్తాం. ఉర్దూ మీడియం టీచర్లకోసం ప్రత్యేక డి.ఎస్.సి. ని నిర్వహిస్తాం.

15. ప్రతి జిల్లాలో కనీసం ఇంటర్ విద్యార్థుల కోసం ఒక క్రిష్టియన్ మైనార్టీ హాస్టల్‌ను ఏర్పాటు చేస్తాం.

16. జాతీయ స్థాయి ప్రమాణాలతో హైదరాబాద్‌లో బాల బాలికలకు హాస్టల్‌ను ఏర్పాటు చేస్తాం.

గిరిజనుల కోసం వివరణాత్మక కార్యాచరణ ప్రణాళిక

1. జనాభా ప్రకారం రిజర్వేషన్లు కొనసాగిస్తాం.

2. పరిశోధన మరియు గిరిజన సంస్కృతిని కాపాడేందుకు ఒక గిరిజన యూనివర్సిటీని నెలకొల్పుతాం.

ప్రతి చేతికీ శక్తి
ప్రతి చేతికీ ప్రగతి

3. ప్రతి జిల్లా కేంద్రంలో గిరిజన భవనాలను నెలకొల్పుతాం.

## ఇ.బి.సి.ల కోసం వివరణాత్మక కార్యాచరణ ప్రణాళిక

1. సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లలో ఇ.బి.సి. లకు అడ్మిషన్ల కోసం కొంత భాగం కేటాయిస్తాం.
2. బి.సి.లతో సమానంగా గృహ నిర్మాణ ప్రాజెక్టుల్లో సబ్సిడీ మరియు ఇతర సౌకర్యాలు కల్పిస్తాం.
3. ఆర్థికంగా వెనకబడిన ఒ.బి.సి. లకు నేషనల్ రాజీవ్‌గాంధీ ఫెలోషిప్స్ ఫర్ ఎస్.సి. / ఎస్.టి. స్టూడెంట్స్ ద్వారా ఉపకార వేతనాలు అందిస్తాం.

## మహిళల అభివృద్ధి కోసం

మహిళలు మరియు పిల్లల అభివృద్ధికోసం చాలా పార్టీలు చేయలేని ఎన్నో కార్యక్రమాలను జాతీయ కాంగ్రెస్ చేస్తుంది. శ్రీమతి ఇందిరా గాంధీ గారు కృషి చేసినట్లుగా స్త్రీల అభివృద్ధి కోసం స్వాతంత్ర్యం తర్వాత ఇంకెవరూ కృషి చేయలేదు. అమె ఆశయాలు కొనసాగిస్తూ స్వర్గీయ రాజీవ్ గాంధీగారు మహిళా సాధికారత కోసం, మహిళ సమస్యల పరిష్కారం కోసం కృషి చేసారు. 73, 74వ రాజ్యాంగ సవరణల ప్రకారం 1/3 వంతు రిజర్వేషన్లు కల్పించిన ఘనత కాంగ్రెస్‌దే.

అసమానతలను, అన్యాయాలను సరిచేసేందుకు మన అక్కాచెల్లెళ్ళు మరియు తల్లులు ఇన్నాళ్ళూ అనుభవించిన చారిత్రక అసౌకర్యాలు సరిచేసేందుకు కృషి చేస్తాం.

తెలంగాణ రాష్ట్రంలో మహిళలకు సమానావకాశాలు అందించేందుకు అనేక చట్టాలు మరియు విధానాలను భారత జాతీయ కాంగ్రెస్ అమలుచేస్తుంది.

1. ప్రతి మహిళ స్వయంగా సంపాదించుకునేందుకు బ్యాంకు నుండి 0% వడ్డీతో లక్ష రూపాయల వరకు రుణాలు అందిస్తాం.
2. నేత మరియు టెక్స్‌టైల్ రంగాలలో నైపుణ్యం కోసం ప్రత్యేక ఐ.టి.ఐ.తో పాటు టెక్స్‌టైల్ డిజైనింగ్ మరియు తయారీలలో శిక్షణ ఇప్పించేందుకు సిరిసిల్లా మరియు పోచంపల్లిలో ప్రత్యేక ఏర్పాటు.
3. ప్రభుత్వ ఉద్యోగాలు సాధించేందుకు మహిళలకు ప్రత్యేక శిక్షణతోపాటు వారి ఉన్నతిపై ప్రత్యేక శ్రద్ధ.
4. ఇంటి పనులను చక్కబెట్టుకుంటూ ఉద్యోగం చేసే వీలును కల్పిస్తూ ప్రతి సంస్థలో ప్రత్యేక శ్రద్ధ తీసుకునేల చేస్తాం.
5. ఉద్యోగం చేసే మహిళల కోసం మంచి మౌలిక సదుపాయలతో కూడిన చైల్డ్‌కేర్ సెంటర్ ఏర్పాటు.

## యువత సాధికారత

యువతే మన ఆస్తిగా భారత జాతీయ కాంగ్రెస్ భావిస్తుంది. 18 ఏళ్ళకే యువతకు ఓటు హక్కు కల్పిస్తూ రాజీవ్‌గాంధీ గారు నిర్ణయం తీసుకున్నారు. ఆ సమయంలో ఆయన మాట్లాడుతూ "యువత భావాలే దేశ దిశను నిర్దేశిస్తాయి". ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ యువత భావాలను మరింత పెంపొందించేదిగా చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. దశాబ్ధ కాలంగా రాజకీయాలలో యువతను కాంగ్రెస్ పార్టీ మరింత ప్రోత్సహిస్తూ వస్తుంది. వారికి ఎన్నో అవకాశాలు

# తెలంగాణ ప్రదేశ్

## ఎన్నికల ప్రణా

కల్పించింది. నాయకత్వ లక్షణాలను పెంపొందించే విధంగా కార్యక్రమాలను రూపొందించింది.

వివరణాత్మక కార్యాచరణ ప్రణాళిక

1. ప్రతి జిల్లాలో ఒక లక్ష వరకు నిరుద్యోగ యువతకు వచ్చే ఐదేళ్ళలో పబ్లిక్ లేదా ప్రైవేటు లేదా స్వయం ఉపాధి రంగాలలో అవకాశాలు.
2. యువ పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించేందుకు రూ. 500 కోట్ల కార్పస్ ఫండ్‌తో యూత్ కోఆపరేటివ్ బ్యాంకు ఏర్పాటు
3. రాజీవ్‌గాంధీ యువ కేంద్రాల ద్వారా అన్ని మండల కేంద్రాలలో ఐ.టి. మరియు లైబ్రరీ సహిత, ఇతర మౌలిక సదుపాయాలను కల్పిస్తాం. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థులకు ఈ కేంద్రాలు ఎంతగానో

ఉపయోగపడతాయి. ప్రభుత్వ సేవలు పథకాలు గురించి సమాచారం ఈ కేంద్రాలలో లభ్యమౌతుంది.

4. పేద విద్యార్థులు లాప్‌టాప్‌లు కొనేందుకు సబ్సిడీని కూడా ఇస్తాం.

5. క్రీడలు మరియు గ్రామీణ క్రీడలను ప్రోత్స హించేందుకు 2 ఎకరాల స్థలంలో స్పోర్ట్స్ క్లబ్‌లను నెలకొల్పుతాం. ప్రతి స్పోర్ట్స్ క్లబ్‌లో ఒక వ్యాయామ ఉపాధ్యాయుణ్ని నియమించి విద్యార్థులకు శిక్షణ ఇప్పిస్తాం.

## ఉపాధి / ఉద్యోగావకాశాలు

ఉపాధి / ఉద్యోగావకాశాల కల్పన అనేది కాంగ్రెస్‌కు అత్యంత ప్రాధాన్యపూరిత అంశం. యువతకు, పని చేయగల స్థితిలో ఉన్న ఇతరులకు చక్కటి జీతభత్యాలు,

# కాంగ్రెస్ కమిటీ

## ఠికె - 2014

మంచి హోదా గల ఉపాధి / ఉద్యోగావకాశాలు కల్పించేందుకు కట్టుబడి ఉంది.

వివరణాత్మక కార్యాచరణ ప్రణాళిక

1. ఇప్పటికే కాంట్రాక్టు ఉద్యోగులుగా ఉన్న వారికి వరుసగా మూడేళ్ళ పాటు, టీపీఎస్సీ పరీక్షలకు హాజరయ్యేందుకు ఐదేళ్ళ వయోపరిమితి సడలింపు కాంట్రాక్టు ఉద్యోగులుగా 8 ఏళ్ళకు మించి సంతృప్తికరంగా పని చేసి, విధుల్లో కొనసాగుతూ, నిబంధనలకు అనుగుణంగా నియమించబడిన వారిని, సంబంధిత విభాగాల్లో వారి అవసరం గనుక ఉంటే, రిజర్వేషన్లు పాటిస్తూ, సీనియారిటీ, రోస్టర్‌లకు అనుగుణంగా క్రమబద్ధీకరించడం జరుగుతుంది.

2. ప్రభుత్వ నియామకాలకు సాదారణ అభ్యర్థులకుగరిష్ఠ వయోపరిమితి 40 ఏళ్ళకు పెంచబడుతుంది. దానితోపాటు బిసి / ఎస్.సి. / ఎస్.టి. విద్యార్థులకు సంబంధిత వయోమినహాయింపు వుంటుంది.

3. ప్రభుత్వ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజ్‌లను ఆధునీకరించి, ప్రభుత్వ ప్రైవేటు రంగాలలో ఉద్యోగ సమాచారాన్ని నిరుద్యోగులకు అందించేలా తీర్చిదిద్దటం జరుగుతుంది.

4. అన్ని ప్రభుత్వ ఉపాధ్యాయ / అధ్యాపక ఖాళీలకు 2 ఏళ్ళలోగా భర్తీచేయడం జరుగుతుంది.

5. ఐటీ / సేవారంగం / ఆహార / వ్యవసాయాధారిత పరిశ్రమల్లో ఉపాధి / ఉద్యోగావకాశాలకు ప్రాధాన్యం.

6. వలస కార్మికుల సంక్షేమం, హక్కుల కోసం ఒక ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేసి, వలస చట్టాలను కఠినంగా అమలు చేయడం

7. ప్రైవేటు రంగంలో వార్తాపత్రికల్లో పని చేస్తున్న కార్మికులు, సిబ్బందికి పెన్షన్ సదుపాయం

8. ఎస్సీ / ఎస్టీ/ ఓబీసీలకు రిజర్వు అయిన బ్యాక్‌లాగ్ ఖాళీలను గుర్తించి, వాటిని భర్తీ చేసేందుకు ప్రత్యేక డ్రైవ్

## వ్యవసాయం మరియు పశు సంవర్ధకం

వ్యవసాయ రంగంలో గణనీయ విజయాలు సాధించిన రాజకీయ నాయకత్వాన్నిఅందించగలగడం కాంగ్రెస్ గర్వకారణం. హరిత విప్లవానికి జవహర్‌లాల్ నెహ్రూ నాంది పలుకగా, శ్రీమతి ఇందిరాగాంధీ దాన్ని మరింత ముందుకు తీసుకెళ్ళారు. ఆహార ధాన్యాలను దిగుమతి చేసుకునే దేశంగా ఉన్న భారత్‌ను ఈ హరిత విప్లవం స్వయం సమృద్ధ దేశంగా మార్చింది. ప్రజానీకానికి ఆహార భద్రతను అందించడమే గాకుండా రైతులకు చక్కటి అవకాశాలను కల్పించింది.

వ్యవసాయంలో వేగవంతమైన అభివృద్ధికి ప్రమేయం ఉండే, మరీ ముఖ్యంగా పేదలు అధికంగా నివసించే వర్షాధార ప్రాంతాల్లో శరవేగంతో కూడిన వృద్ధికి కాంగ్రెస్ ప్రాధాన్యం ఇస్తోంది. వ్యవసాయాన్ని లాభసాటిగా వృత్తిగా మార్చడంపై మేము దృష్టి పెట్టాం. వ్యవసాయ వైవిధ్యీకరణ, అగ్రి

ప్రతి చేతికీ శక్తి
ప్రతి చేతికీ ప్రగతి

ప్రాసెసింగ్ మరియు గ్రామీణ పారిశ్రామీకీకరణ కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా నిర్వహిస్తోంది. పాడి పరిశ్రమ, మత్స్య పరిశ్రమ, తోటల పెంపకం, సెరికల్చర్ కూడా ఎంతో అభివృద్ధి చెందాయి.

వ్యవసాయ రంగంలో ఉత్పాదకత పెంపు మరియు ఆదాయాల వృద్ధి అవకాశాలను అందించడాన్ని తెలంగాణ లో కాంగ్రెస్ కొనసాగించనుంది. రైతులకు మరీ ముఖ్యంగా చిన్న, సన్న కారు రైతులకు, మహిళలకు సాధ్యమైనంత సహాయం చేసేందుకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది.

వివరణాత్మక ప్రణాళిక

1. వ్యవసాయ కార్యకలాపాలను ప్రోత్సహించేందుకు గాను బ్యాంకు అకౌంట్ కలిగిన ప్రతీ రైతుకు ప్రోత్సాహకంగా రూ. 10,000 అందిస్తాము

2. పగటి పూట 7 గంటల పాటు రైతులకు నాణ్యమైన విద్యుత్ ఇవ్వబడుతుంది.

3. చిన్న, సన్నకారు రైతులకు బ్యాంకులు మరియు సహకార సంఘాల నుంచి 0% వడ్డీకి రుణాలు, వివిధ వ్యవసాయ పథకాలు అమలు కానున్నాయి.

4. విత్తనాలు, యూరియా, రుణసదుపాయం పొందడం, మార్కెట్‌లో తమ ఉత్పత్తులను లాభసాటిగా అమ్ముకునేందుకు రైతులకు సహకార సంఘాలు సహకరిస్తున్నాయి.

5. అన్ని పంటలకూ వ్యవసాయ బీమా విస్తరిస్తాం

6. రైతుల ఆర్థిక ప్రయోజనాలను కాపాడేందుకు రూ. 1000 కోట్లతో మార్కెట్ ఇంటర్వెన్షన్ నిధి ఏర్పాటు

7. రాష్ట్రంలో అన్ని ప్రధాన పంటలకు, రాష్ట్ర ప్రభుత్వ మద్దతుతో కూడిన కనీస మద్దతు ధర ప్రకటించేందుకు రాష్ట్రస్థాయిలో సీఏసీపీ (కమిషన్ ఆన్ అగ్రికల్చరల్ కాస్ట్స్ అండ్ ప్రైసెస్) ఏర్పాటు

8. మోసపూర్వక వ్యాపారుల నుంచి రైతులను కాపాడేందుకు గాను రైతు స్నేహపూర్వక సమగ్ర విత్తన నియంత్రణ చట్టం అమలు

9. పశువుల దాణా వృద్ధి చేసుకోవడం, బ్రీడ్ వృద్ధి చేయడం, మార్కెటింగ్‌పై పెట్టుబడులు పెట్టడం ద్వారా పశుసంవర్ధక రంగానికి ఊతం ఇవ్వడం. దాంతోపాటుగా చేపల పెంపకం, పాడిపరిశ్రమ, కోళ్ళ పరిశ్రమకు మార్కెటింగ్ సదుపాయాలు కల్పించడం

10. శీతల గిడ్డంగులు, అధునాతన సాంకేతికత, మెరుగైన రవాణా సదుపాయాలను అన్నిజిల్లాల్లో కల్పించడం. గ్రామస్థాయిలో నాణ్యమైన విత్తనోత్పత్తిని ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది. రైతులకు మెరుగైన ధర వచ్చేందుకు వీలుగా, వారి ఉత్పాదనలను ప్రకటించిన కనీస మద్దతు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది.

11. తుపానులు, భారీ వర్షాలు, ఈదర గాలుల కారణంగా నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లించడంతో పాటుగా రుణసదుపాయం అందిస్తుంది.

12. ఆత్మహత్య చేసుకున్న రైతుల కుటుంబాలకు జి.ఒ. 421 కింద ప్రభుత్వం పరిహారం అందజేస్తుంది.



13. రైతులందరికీ ఆరోగ్య కార్డులను ప్రభుత్వం అందిస్తుంది.

## భూ సంస్కరణలు

తెలంగాణలో అందరికీ మరీ ముఖ్యంగా పేదలకు భూమిని ఇచ్చేందుకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది. సజావుగా భూమిపై హక్కులు కల్పించేందుకు అవసరమైన పథకాలను, విధానాలను ప్రభుత్వం అమలు చేస్తుంది. గిరిజనులు, కోయలు, గోండులు, కొండ రెడ్డి తదితర తెగల ప్రయోజనాలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది.

వివరణాత్మక కార్యాచరణ ప్రణాళిక

1. భూమి రికార్డులు అప్‌డేట్ చేసేందుకు, సీలింగ్ పరిమితులను పునర్ నిర్వచించేందుకు, వ్యవసాయంపై ఆధారపడని వ్యక్తులు వ్యవసాయ

భూమిని కొనుగోలు చేయకుండా నిరోధించేందుకు, సేకరించిన భూమిని అసైన్ చేసేందుకు, అసైన్డ్ భూముల క్రయవిక్రయాలను నిరోధించేందుకు గిరిజన భూముల పరిరక్షణకు నూతన భూ సంస్కరణల విధానాన్ని రూపొందించడం జరుగుతుంది.

2. కోనేరు రంగారావు కమిటీ సిఫారసులను ప్రభావపూరితంగా అమలు చేసేందుకు కార్యాచరణ ప్రణాళిక ప్రకటిస్తాం. ఏడాదిలోగా అన్ని సిఫారసులను అమలు చేస్తాం.

3. నిర్దిష్ట ప్రయోజనం కోసం భూమిని కేటాయిస్తే, నిర్దేశిత ప్రయోజనం కోసం దాన్ని ఉపయోగించ కపోతే, కేటాయింపును పున:సమీక్షిస్తాం

4. భూదానోద్యమ భూములు, వక్ఫ్ భూములు కాపాడబడుతాయి. వాటిపై సమీక్ష ఉంటుంది.

5. ఎస్సీ, ఎస్టీలందరికీ ఇచ్చిన అసైన్డ్ భూములను సమీక్షించడం జరుగుతుంది.

## నీటి పారుదల అభివృద్ధి

వ్యవసాయ రంగ అభివృద్ధి, ఉత్పాదకత పెంపు, ఆదాయాల వృద్ధికి కాంగ్రెస్ కృషి చేస్తుంది. తమ వ్యవసాయోత్పత్తులను అధికం చేసుకునేందుకు అవసరమైన నీటిపారుదల వసతిని రైతులకు కల్పించేందుకు ప్రయత్నిస్తుంది.

వివరణాత్మక కార్యాచరణ ప్రణాళిక

1. తెలంగాణ సమగ్ర అభివృద్ధికి గాను గోదావరి వ్యాలీ అథారిటీ ఏర్పాటు ద్వారా గోదావరి జలాల వినియోగం జరుగుతుంది. గరిష్ఠ స్థాయిలో నీటి పారుదల వసతి కల్పించేందుకు, రవాణా సదుపాయం కల్పించేందుకు దశలవారీగా చర్యలు ఉంటాయి.

2. జలయజ్ఞం కింద చేపట్టిన ప్రాజెక్టుల సత్వరపూర్తికి ప్రయత్నాలు.

3. చేవెళ్ళ – ప్రాణహిత ప్రాజెక్టు, పాలమూరు ఎత్తిపోతల పథకాలను జాతీయ ప్రాజెక్టులుగా చేపట్టి ఐదేళ్ళలో పూర్తి చేయడం.

3. ఐదేళ్ళలో పూర్వరూపు వచ్చేలా 35,974 చెరువుల పునర్ నిర్మాణం, పునరుద్ధరణ.

4. రైతులకు తగు శిక్షణ, ఆర్థిక సాయం, సాంకేతిక ఉపకరణాలు అందించడం ద్వారా మైక్రో ఇరిగేషన్‌కు ప్రోత్సాహం.

## మౌలిక వసతులు మరియు పారిశ్రామికాభివృద్ధి

భారతదేశ అభివృద్ధికి మౌలిక వసతులే వెన్నెముక అని కాంగ్రెస్ విశ్వసిస్తుంది. సెజ్‌లు ఏర్పాటు చేయడం ద్వారా మరియు తయారీ, ఎరువులు, థర్మల్, జలవిద్యుత్ లపై దృష్టి పెట్టడం ద్వారా తెలంగాణ రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని వేగవంతం చేసేందుకు అది కట్టుబడి ఉంది. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను అభివృద్ధి చేసేందుకు పటిష్ఠ చర్యలు తీసుకోనుంది. ఆయా పథకాలు, కార్యక్రమాల అమలుకు ఆయా అథారిటీలను పటిష్ఠం చేయనుంది.

## చిన్న, మధ్యతరహా మరియు భారీ పరిశ్రమలు – వివరణాత్మక కార్యాచరణ ప్రణాళిక

1. నూతన పరిశ్రమల స్థాపనకు గాను పారిశ్రామిక కారిడార్‌ల ఏర్పాటు

2. భారీ పరిశ్రమలు, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు సింగరేణితో అనుసంధానించబడుతాయి.

3. నిరంతరాయ విద్యుత్ సరఫరాగాను విద్యుత్ ఉత్పాతన పెంపు

4. నష్టాలతో ఉన్న పరిశ్రమలకు అండగా నిలిచేందుకు

వ్యూహ రూపకల్పన మరియు ప్రభుత్వ యాజమాన్యంలోని పరిశ్రమలను కాపాడుకునేందుకు అనుబంధ పరిశ్రమలకు ప్రోత్సాహం

5. రూపొందించబోయే విధానాల్లో నిలకడ, కొనసాగింపు మరియు స్పష్టత.

6. ఖాయిలా పరిశ్రమల పునరుద్ధరణకు అవకాశం కల్పించడం.

వివరణాత్మక కార్యాచరణ ప్రణాళిక – రవాణా

1. అన్ని జిల్లా ప్రధాన కేంద్రాలు కూడా అన్ని వాతావరణాలకు తగిన 6 లేన్ల రహదారులతో అనుసంధానం.

2. హై స్పీడ్ రైళ్ళ ద్వారా హైదరాబాద్‌తో కరీనంగర్ జిల్లా అనుసంధానం

3. వేగవంతమైన రవాణా మరియు కనెక్టివిటీకి హామీ. రైల్వే లైన్లు కలిగి ఉన్న అన్ని జిల్లా ప్రధాన కేంద్రాల్లోనూ ఎంఎంటీఎస్ సేవలు. గ్రామాలను సమీప పట్టణాలు, మెట్రోరైలుతో అనుసంధానం చేసేందుకు తారు రోడ్ల నిర్మాణం

4. నిజామాబాద్, వికారాబాద్, నల్గొండ మార్గాలలో రైల్వే లైన్లను రెట్టింపు చేయడం ద్వారా రైల్వే సేవలను అధికం చేయడం.

5. జనతా రోడ్లు: అన్ని గ్రామాలు కూడా తారు రోడ్లతో అనుసంధానం చేయబడుతాయి. గ్రామాల్లో అంతర్గత సీసీ రోడ్లు, కాల్వలు ఉంటాయి.

6. 'ప్రభుత్వంలో ఏపీఎస్ఆర్టీసీ విలీనంపై అధ్యయన కమిటీ' చేసిన సిఫారసుల అధ్యయనం మరియు అమలు

## వివరణాత్మక కార్యాచరణ ప్రణాళిక – విద్యుత్

1. సిరిసిల్ల మరియు పోలవరంలలోని సెజ్‌లకు కనీసం 8–9 గంటల పాటు నిరంతరాయ విద్యుత్ సరఫరాకు గాను సోలార్ పీవీ విద్యుత్ ఉత్పాదన కేంద్రాల ఏర్పాటు

2. రైతుల ఉన్నతికిగాను, పగటి పూట 7 గంటల పాటు నిరంతరాయంగా నాణ్యమైన విద్యుత్ మరియు బోరు బావుల కోసం సోలార్ ఆధారిత పంపుసెట్లను సబ్సిడీ రేట్లకు అందరు రైతులకు అందించడం.

3. ప్రాధాన్యపూరితంగా శంకర్‌పల్లి మరియు నెదునూరు విద్యుత్ ప్లాంట్ల నిర్మాణం పూర్తి చేయడం

4. తెలంగాణ లోని ప్రతీ మండలంలో కూడా 30 మెగావాట్ల సోలార్ యూనిట్లను పీపీపీ విధానంలో నెలకొల్పడం

## సింగరేణి పారిశ్రామిక కారిడార్ – వివరణాత్మక కార్యాచరణ ప్రణాళిక

1. కొత్తగూడెం & గోదావరిఖనిలలో సింగరేణి ఆసుపత్రులను సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులుగా మార్చడం

2. స్థానిక యువతకు ఉపాధి కల్పించేందుకు మరియు

# తెలంగాణ ప్రదే

# ఎన్నికల ప్రణా

తక్షణ విద్యుత్ డిమాండ్‌ను ఎదుర్కొనేందుకు తెలంగాణలో నూతన బొగ్గుగనుల గుర్తింపు మరియు పిట్‌హెడ్స్‌వద్ద పవర్ ప్లాంట్స్ నిర్మాణం

3. డిపెండెంట్ ఎంప్లాయిమెంట్ పాలసీ (తన కుమారుడి ఉపాధి కోసం కార్మికుడు స్వచ్ఛందంగా రిటైర్ కావడం) ను పునరుద్ధరించడం

4. సింగరేణి క్వార్టర్లలో ఉండని కార్మికుల కోసం 'మీ ఇంటిని సొంతం చేసుకోండి' స్కీమ్‌ను అమలు చేస్తాం.

5. వెలికితీసే ప్రతీ టన్ను బొగ్గుపై రూ. 5 లెవీ విధించి దాన్ని స్థానిక ప్రాంతాల అభివృద్ధికి (సీఎస్ఆర్) వినియోగించడం

6. సింగరేణిలో నైపుణ్యం అవసరం లేని / కొద్దిపాటి నైపుణ్యాలు మాత్రమే అవసరమయ్యే ఉద్యోగాలన్నిం

టినీ స్థానికులకే ఇవ్వడం

### పట్టణాభివృద్ధి - స్మార్ట్ సిటీలు, సేఫ్ సిటీలు మరియు బ్రాండ్ హైదరాబాద్:

ఇన్‌క్లూజివ్ నగరాల రూపకల్పనకు, పట్టణ పాలనను పునర్‌వ్యవస్థీకరించేందుకు, తక్కువ ఆదాయవర్గాల గృహనిర్మాణ మార్కెట్‌ను పెంచేందుకు మరియు మౌలిక వసతుల ఏర్పాటులో భారీగా పెట్టుబడులకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది. పట్టణీకరణ సవాళ్ళను అధిగమించేందుకు ప్రో-యాక్టివ్ విధానాన్ని అనుసరించేందుకు కట్టుబడి ఉంది.

– 'బ్రాండ్ హైదరాబాద్' ఇమేజ్‌ను ప్రమోట్ చేసేందుకు అవసరమైన చర్యలను కాంగ్రెస్ తీసుకుంటుంది. హైదరాబాద్‌ను కాపాడుతూ అంతర్జాతీయ స్థాయి నగరంగా

# కాంగ్రెస్ కమిటీ

# ఔక - 2014

వృద్ధి చేస్తుంది. సమీప భవిష్యత్తులో ఒలింపిక్స్ గేమ్స్ నిర్వహించడం లక్ష్యంగా మౌలిక వసతులను వృద్ధి చేయడం జరుగుతుంది. సంస్కృతి, పాలన మరియు పారిశ్రామికంగా హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్‌ను కాపాడుతాం.

### స్మార్ట్ సిటీస్, సేఫ్ సిటీస్ - వివరణాత్మక కార్యాచరణ ప్రణాళిక

1. చక్కటి కాలిబాటలు, తగినంత పచ్చదనం, శాటిలైట్ టౌన్‌షిప్స్, ఆధునిక ప్రజా రవాణా, అన్ని వాతావరణాలకు అనువైన రహదారులు, డ్రైనేజీ, 24 గంటలూ మంచినీటి సరఫరా, వాడిన నీటిని రీసైక్లింగ్ చేయడం లాంటి సేవలు పౌరులందరికీ అందించబడుతాయి.

2. మూసీలోకి వచ్చే నీటిని ముందుగా శుద్ధి చేస్తామని, కాలుష్యం లేని జలాలు నదిలో ప్రవహిస్తాయని మేము హామీ ఇస్తున్నాం. మూసీ పరిసరాలను కాపాడుతాం మరియు వాటిని కాలిబాటలుగా / సైకిల్ బాటలుగా తీర్చిదిద్దుతాం.

3. రాజకీయ ఒత్తిళ్ళ నుంచి పోలీసు వ్యవస్థను కాపాడేందుకు విస్తృత స్థాయిలో పోలీసు సంస్కరణలను ప్రవేశపెడుతాం. లింగ సంబంధిత నేరాలపై తక్షణం స్పందించేలా పోలీసు యంత్రాంగాన్ని తీర్చిదిద్దుతాం.

### పర్యాటకం, సంస్కృతి మరియు ఆధ్యాత్మికత

తెలంగాణ సంస్కృతి మరియు పర్యాటకాలను అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది. వేములవాడ, యాదగిరిగుట్ట, బాసర, కాళేశ్వరం లాంటి ఆధ్యాత్మిక కేంద్రాల పరిసరాల్లో ఆధ్యాత్మికత పెంపొందేలా ఆలయ పర్యాటకాన్ని వృద్ధి చేస్తాం. భోనగిరి, రామగిరి లాంటి ఫోర్ట్-రాక్ క్లైంబింగ్ కేంద్రాలుగా వృద్ధి చేస్తాం. ఆమ్రాబాద్, ఏటూరు నాగారం లాంటి వాటిని టైగర్ శాంక్చుయరీలుగా, ఫారెస్ట్ ట్రెక్కింగ్ కేంద్రాలుగా వృద్ధి చేస్తాం. దీనికి అదనంగా అంతర్జాతీయ రోగులను ఆకట్టుకునేలా కార్పొరేట్ ఆసుపత్రుల్లో 5 స్టార్ సదుపాయాలతో హెల్త్ టూరిజాన్ని కూడా ప్రోత్సహిస్తాం.

### పాలనా సంస్కరణలు

1. రాష్ట్ర సంస్కృతిని పరిరక్షించేందుకు, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో మహిళల పాత్రకు గుర్తింపుగా బతుకమ్మ పండుగను రాష్ట్ర పండుగగా ప్రకటిస్తాం. గిరిజన సంప్రదాయాలకు పట్టం కట్టే రీతిలో సమ్మక్క - సారలమ్మ జాతరను రాష్ట్ర పండుగగా గుర్తిస్తాం.

2. అర్చకుల సంక్షేమం కోసం రూ. 25 కోట్ల మూలనిధితో అర్చక సంక్షేమ నిధిని ఏర్పాటు చేస్తాం.

3. ధూప,దీప, నైవేద్య పథకం కింద ఒక్కో ఆలయానికి రూ. 5,000 అందిస్తాం.

4. ఇప్పటికే ఉన్న ధార్మిక పరిషత్‌ను మరింత పటిష్ఠం చేసి కొనసాగిస్తాం

5. పర్యాటక రంగాన్ని వృద్ధి చేసేందుకు, చారిత్రక కట్టడాలు మరియు ప్రాంతాలను హెరిటేజ్ సైట్స్‌గా

ప్రతి చేతికీ శక్తి
ప్రతి చేతికీ ప్రగతి

గుర్తిస్తాం. సినీ నిర్మాణరంగాన్ని ప్రోత్సహిస్తాం. ఫిల్మ్ ఇనిస్టిట్యూట్‌ను నెలకొల్పుతాం. మానస సరోవరం, అమరనాథ్‌లను సందర్శించే తీర్థయాత్రికులకు సబ్సిడీ అందిస్తాం.

6. తెలంగాణ భాష, సంస్కృతి పరిరక్షణకు గాను తెలుగు యూనివర్సిటీ, అకాడమీలు కృషి చేస్తాయి. తెలంగాణ పాట, నాటకాలకు సంబంధించి ఒక సంస్థను నెలకొల్పుతాం.

## పాలనాపరమైన సంస్కరణలు

పాలనావ్యవస్థల్లో పారదర్శకతకు హామీ ఇచ్చేందుకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది. కనీస స్థాయిలో ప్రభుత్వం – గరిష్ఠ స్థాయిలో పాలన అనేది ప్రభుత్వ ధ్యేయంగా ఉంటుంది.

రెండో అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ కమిషన్ చేసిన సిఫారసులను అక్షరాలా అమలు చేస్తాం.

వివరణాత్మక కార్యాచరణ ప్రణాళిక

1. తెలంగాణ నూతన రాష్ట్రంలో జాతీయ సలహా మండలి (ఎన్ఏసీ) తరహాలో సామాజిక విధానాలు, కార్యక్రమాలు, చట్టాల్లో సలహాలు ఇచ్చేందుకు మేధావులు, నిపుణులతో రాష్ట్ర సలహా మండలిని ఏర్పాటు చేస్తాం.
2. ఆర్‌టీఐ యాక్ట్ 4వ సెక్షన్ కాలనిర్దేశిత అమలుకోసం ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేస్తాం. అధికారులు తమ వద్ద ఉన్న సమాచారాన్ని వెల్లడించేందుకు ఇది వీలు కల్పిస్తుంది.
3. వివిధ చట్టాల కింద కింద ఏర్పాటయ్యే అన్ని మానిటరింగ్ మరియు విజిలెన్స్ కమిటీలను సమీక్షిస్తాం.
4. తెలంగాణ జిల్లాలను పునర్వ్యవస్థీకరిస్తాం. జనాభా, భౌగోళిక స్వభావం వంటి అంశాల ఆధారంగా 8–10 జిల్లాలు కొత్తగా ఏర్పాటవుతాయి.

## పంచాయత్‌రాజ్ సంస్థల మరియు పట్టణ స్థానిక సంస్థల సాధికారికత

పంచాయత్‌రాజ్ సంస్థలు మరియు పట్టణ స్థానిక సంస్థలు లాంటి స్థానిక స్వయంపాలన వ్యవస్థలను పటిష్ఠం చేసేందుకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది.

వివరణాత్మక కార్యాచరణ ప్రణాళిక

1. ఆయా స్థానిక సంస్థలకు విధులు, నిధులు బదిలీ చేస్తాం.
2. వికేంద్రీకరణ మరియు భాగస్వామ్య ప్రక్రియల ద్వారా ప్రణాళికలు రూపొందించేందుకు జిల్లా ప్లానింగ్ కమిటీలకు సాధికారికత కల్పిస్తాం.
3. ఆయా కార్యక్రమాలు చేపట్టేందుకు గ్రామ పంచాయతీలకు యునైటెడ్ ఫండ్స్ లభ్యమయ్యేలా చేస్తాం

## ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ

నేటి కాలంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ప్రాధాన్యాన్ని కాంగ్రెస్ గుర్తించింది. దాన్ని ప్రమోట్ చేసేందుకు ఎంతో ప్రాధాన్యం ఇస్తోంది. ఉజ్వల తెలంగాణలో ఐటీ పరిశ్రమ వెలుగులు

తెలంగాణ ప్రదే

ఎన్నికల ప్రణా

విరజిమ్మేలా దాని పై దృష్టి పెట్టడాన్ని కొనసాగిస్తాం.

1. అంతర్జాతీయ ఇన్వెస్టర్లను ఆకుట్టకునేందుకు అంతర్జాతీయ స్థాయి మౌలికవసతుల ఏర్పాటు
2. ఐటీ ఉద్యోగుల రాకపోకలకు వీలుగా మెట్రో రైలు మరియు ఎంఎంటీఎస్ ఫేజ్ –II లను సత్వరమే పూర్తి చేయడం
3. ఐటీ పరిశ్రమలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా
4. నిర్దేశిత కాలపరిమితితో ఇ-క్లియరెన్స్
5. మహిళా సిబ్బంది రక్షణకు ప్రత్యేక భద్రతా చర్యలు
6. గ్రామీణ ఐటీ సంస్థలకు ప్రోత్సాహకాలు
7. అంతర్జాతీయ ఐటీ పటంలో 'బ్రాండ్ తెలంగాణ'కు కృషి

## ఎన్ఆర్ఐల సంక్షేమం

తెలంగాణ ఎన్ఆర్ఐల సేవలకు గుర్తింపు మరియు విలువను ఇస్తూ వారి సంక్షేమానికి మేము కట్టుబడి ఉన్నాం.

వివరణాత్మక కార్యాచరణ ప్రణాళిక

1. ఎన్ఆర్ఐల మరీ ముఖ్యంగా గల్ఫ్ ఎన్ఆర్ఐల సంక్షేమం కోసం సంక్షేమ నిధి ఏర్పాటు. అవసరమైన సందర్భాల్లో వారిని ఆదుకునేందుకు నిధి ఏర్పాటు
2. వెనక్కు వచ్చే వారి పునరావాసానికి వడ్డీ లేకుండా లేదా తక్కువ వడ్డీతో ఆర్థిక సాయం
3. గల్ఫ్‌కు వలస వెళ్ళే వారికి బీమా సదుపాయం. గల్ఫ్‌లో మరణించిన కార్మికుల కుటుంబసభ్యులకు ఎక్స్‌గ్రేషియా చెల్లింపు

# కాంగ్రెస్ కమిటీ

# ఐక - 2014

## సినిమా పరిశ్రమ & టీవీ ప్రొడక్షన్

1. ప్రస్తుతం ఉన్న శ్లాబ్ సిస్టమ్ సమీక్ష మరియు సినిమా పరిశ్రమను ప్రోత్సహించేలా సంస్కరణలు. ఇ-టికెటింగ్‌కు ప్రోత్సాహం
2. గ్రామీణ ప్రాంతాల్లో 100 సీట్లతో కూడిన మినీ థియేటర్ల నిర్మాణానికి ప్రోత్సాహం
3. స్థానిక ప్రొడక్షన్ యూనిట్లు మరియు కళాకారులకు ప్రోత్సాహకాలు
4. తెలంగాణ కళాకారులను ప్రోత్సహించేందుకు హైదరాబాద్ ఫిల్మ్ ఇనిస్టిట్యూట్ ఏర్పాటు
5. పైరసీని తీవ్రనేరంగా పరిగణిస్తాం. పైరసీని నిరోధించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటాం.

## పోలీసు పాలనా వ్యవస్థ

పోలీసు పాలనా వ్యవస్థలో పారదర్శకత మరియు బాధ్యతాయుతను తీసుకువచ్చేందుకు ప్రయత్నిస్తాము మరియు మానవ హక్కులను గౌరవించేలా చూస్తాము.

## మా అభ్యర్థన

పలు దశాబ్దాలుగా ఉన్న ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఆకాంక్ష నెరవేరడంలో కాంగ్రెస్ మాత్రమే తెలంగాణ ప్రజల పక్షాన నిలిచిందన్నది చరిత్ర నిరూపించిన సత్యం. శాంతియుత మరియు ప్రజాస్వామిక మార్గాల్లో సమీకృత అభివృద్ధిని సాధించడం ద్వారా తెలంగాణను అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ కట్టుబడి ఉంది.

కాంగ్రెస్‌కు మద్దతు ఇవ్వాల్సిందిగా తెలంగాణ ప్రజానీకాన్ని మేము అభ్యర్థిస్తున్నాం. తద్వారా మేము మా ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చగలుగుతాము.

కాంగ్రెస్‌కు మేనిఫెస్టో అనేది ప్రాణం. చేసిన వాగ్దానాలను నెరవేర్చేందుకు అది కట్టుబడి ఉంది.

మేనిఫెస్టో అనేది తప్పనిసరిగా పాటించి తీరాల్సిన పాలనకు అజెండా.

ప్రగతిని సాధిస్తూ, పారదర్శక విధానంలో దాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేసే సుపరిపాలనకు ఇది ఎజెండా.

2014 అసెంబ్లీ ఎన్నికల్లో... స్పష్టమైన విజన్‌తో, విలువలతో సుదీర్ఘ ట్రాక్ రికార్డు కలిగిన కాంగ్రెస్ ఒకవైపున ఉంటే మరోవైపున బలహీనవర్గాలపై ఆధిపత్యం చలాయించాలనుకునేవి, ద్వేషభావాలను పెంపొందించేవి ఉన్నాయి.

కాంగ్రెస్‌కు ఓటేయడమంటే తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను నెరవేర్చుకోవడమే.

ఆర్థిక వృద్ధి, సామాజిక సామరస్యం, బలహీనవర్గాలకు సాధికారికత, ప్రజాస్వామ్య వ్యవస్థల పటిష్ఠం అన్నీ కలసికట్టుగా సాగుతాయి.

నూతన తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయం అందించగలిగేది ఒక్క కాంగ్రెస్ మాత్రమే.

జై తెలంగాణ కాంగ్రెస్......

ప్రతి చేతికీ శక్తి
ప్రతి చేతికీ ప్రగతి

జై కాంగ్రెస్
జై తెలంగాణ

## తెలంగాణ సర్వతోముఖాభివృద్ధికి
## కాంగ్రెస్‌ను బలపరచండి